ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
ఆదివారం 04, జనవరి 2026 | 16 పేజీలు



# ఏసీబీ వలలో అటవీ అధికారులు

**3.51 లక్షలు తీసుకుంటూ పట్టుబడిన వైనం**

**వివరాలు వెల్లడించిన ఏసీబీ డి ఎస్పీ రమేష్**

కొత్తగూడెం, జనవరి 3 ప్రభాతవార్త: రూ. 3.51 లక్షలు లంచం తీసుకుంటూ అటవీ అధికారి, మరో ప్రైవేట్ వ్యక్తి

2వ పేజీలో...



# ఛత్తీస్‌గఢ్‌లో.. భారీ ఎన్‌కౌంటర్



2వ పేజీలో...

**14 మంది మావోయిస్టుల మృతి**

**సుక్మాలో 12 మంది, బీజాపూర్ జిల్లాలో ఇద్దరు మృతి**

**చర్ల, జనవరి 3 (ప్రభాతవార్త) :** మావోయిస్టు పార్టీకి వరస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఒకపక్క డిజిపి శివధర్ రెడ్డి ఎదుట పి ఎల్ జి ఏ కమాండర్ మావోయిస్టు కీలకనేత బాడ్సే సుక్కా అలియాస్ దేవా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకనాల రాజిరెడ్డితో సహా 21మంది మావోయిస్టులు లొంగిపోయిన సమయంలోనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా, బీజపూర్ జిల్లాలలో జరిగిన రెండు వేర్వేరు ఎన్ కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకున్నదన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఒకేరోజు కీలక నేతల లొంగుబాటు, ఎన్ కౌంటర్లలో 14 మంది మృతిచెందడం సంచలనంగా మారింది.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన గడువుకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉండగా



2వ పేజీలో...

# కమ్యూనిజం అజరామరం

**పదవులకంటే ప్రజలే ముఖ్యం**

**ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏ నాడైన ప్రజల కోసం పనిచేసాయా**

**అసెంబ్లీకి రానివారు రాజీనామా చేయాలి**

**ఆ 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపండి**

**శత వసంత ముగింపు సభను జయ ప్రదం చేద్దాం**

**సిపిఐ నేత నారాయణ**

చర్ల ప్రభాతవార్త

ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నోఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డా. కే నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు కొమ్ము నృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి



2వ పేజీలో...

# ఫిట్ నెస్ లేకపోతే ఉపేక్షించం

**కాలేజీ బస్సు బోల్తా పై జిల్లా ఎస్పీ గరం గరం...**

**యాజమాన్యాలు వాహనాల ఫిట్ నెస్ పై దృష్టి సారించాలి**

**జిల్లా రవాణా శాఖాధికారులకు సూచనలు చేసిన ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, జనవరి 3 ప్రభాతవార్త: ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే ఉపేక్షించేది లేదని, సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ, రవాణా శాఖ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. శనివారం నాడు ఎస్పీ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ముందుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నిర్దిష్ట సైన్ బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికే అగ్రనేతలు అందరూ లొంగిపోతున్నారు.మరికొందరు ఎన్ కౌంటర్లలో మృతిచెందారు.కాగా మావోయిస్టు చీఫ్ తిప్పరి తిరుపతి ( దేవ్ జీ) గణపతి పాపారావు దామోదర్ తోపాటు మరో ఇద్దరు నాయకులే మావోయిస్టు పార్టీని నడిపిస్తున్నారు.వీరు సైతం లొంగిపోయే ఆస్కారం ఉందని వదంతులు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి.అదే జరిగితే మావోయిస్టు పార్టీ కనుమరుగు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.. కాగాబస్తర్ రేంజ్ పరిదిలోని సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్న సమాచారంతో డిఆర్జీ సిఆర్ పి ఎఫ్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి.ఈ క్రమంలో శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరు వర్గాల మధ్య పలు దఫాలుగా హోరాహోరీగా కాల్పులు చోటుచేసుకోగా 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మరోవైపు బీజపూర్ జిల్లా దక్షణ ప్రాంతంలో చోటు చేసుకున్న మరో ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. రెండు ఎన్ కౌంటర్ల నుండి మొత్తం 14 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాదీన పరుచుకున్నారు. వీరిని గుర్తించాల్సి ఉంది. ఎన్ కౌంటర్ ప్రాంతం నుండి ఏకే 47, ఇన్ సాస్ రైఫిల్స్, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, భారీ సంఖ్యలో ఆయుదాలు, పేలుడు పదార్థాలు, ఇతర మావోయిస్టు వస్తువులను స్వాదీన పరుచు కున్నారు. ఎన్ కౌంటర్లను బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజ్, సుక్మా జిల్లా ఎస్ పి గౌరవ్ రాయ్, బీజపూర్ జిల్లా ఎస్ పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ దృవీకరించారు.

## కమ్యూనిజం అజరామరం

(మొదటి పేజీ తరువాయి..)

నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్ము వేసిన చందంగానే ఉంటుందని చెప్పారు. గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని ఆ సమస్యను ఇరు ముఖ్యమంత్రులు పరిష్కరించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలానికి చెందిన ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని, ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన కారణంగా సరిహద్దులు గజిబిజిగా ఉన్నాయని వాటిపై పాలకులు మోనంగా ఉండటం విడ్డూరంగా ఉండన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అలిగి అసెంబ్లీకి రావడం లేదని, ప్రజా ధనంతో జీతభత్యాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారు చట్టసభలోకి రాకపోవటం అన్యాయమని, అలాంటివారు వారి పదవులకు రాజీనామా చేయటం మంచిదని చెప్పారు. త్వరలో జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీ కుమారి, వీషంశెట్టి పూర్ణచంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయుమ్, అడ్డగర్ల తాతాజీ, నూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనారాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర్ణ, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్క రాజా రావు, సర్పంచ్లు నూపా సునీత, శ్యామల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ లేకపోతే ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి..)

వాహన దారులందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా నిత్యం వాహన తనిఖీలు చేపట్టి అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలకు విద్యార్థులను తరలించ డానికి ఉపయోగించే బస్సులు, వాహనాల విషయంలో ఖచ్చితమైన నియమ,నిబంధనలను పాటించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిత్యం వాహన తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పొగమంచు కారణంగా ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ,ప్రయివేట్ బస్సుల ఫిట్ నెస్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్స్ వి.వెంకటరమణ, డి.మనోహార్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ ఫారుక్, రాజశేఖర్ రెడ్డి, అశోక్, రాకేష్, శ్వేత, మానస తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అటవీ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)



ఏసీబీ కి పట్టుబడిన సంఘటన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పీ రమేష్ మీడియాతో మాట్లాడుతూ... టీఎఫ్డిసి ప్లాంటేషన్ మేనేజర్ తాడి రాజేందర్, డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణిలు కలిసి కాంట్రాక్టర్ వద్ద నుండి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు 32 వేల టన్నులు టన్నుకు మొత్తం తమకు 28 లక్ష లు 80 వేలు లంచం డిమాండ్ చేసారు. అయితే తోలి విడతగా తాము బిల్లు చేయాలంటే తమకు 3 లక్షల 51 వేలు లంచం ఇవ్వాలని అడిగారు.

దింతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ ని సంప్రదించాడు. కొత్తగూడెం ఫారెస్ట్ సబ్ డివిజన్ ప్లాంటేషన్ మేనేజర్ తాడి రాజేందర్, ప్రైవేట్ వ్యక్తి చెన్నం గోపాలకృష్ణలను కలిసి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి పరారీలో ఉన్నారన్నారు.

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంగా చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని ఆయన అభ్యర్థించారు.

ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించవచ్చని, ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించ బడుతుందని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

### -50కేజీల బియ్యం, రూ.2వేల నగదు అందజేత

కాటారం, జనవరి 3, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం కాటారం మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడిపల్లి రవి తల్లి గడిపెల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కేజీల రైస్ బ్యాగును, రూ.2000నగదును ధర్మసాగర్ మాజీ సర్పంచ్ అనూష-రాజు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తోట ముత్తయ్య, మాజీ సర్పంచ్ తోట మల్లికార్జున్, వార్డు సభ్యులు తోట మల్లికార్జున్, పొట్ల శ్రీను, అలికి సమ్మయ్య, తోట రాకేష్, కోరబోయిన నవీన్‌లు ఆర్థిక సాయం అందజేశారు.పరామర్శలో వారితో పాటు కనుకుంట్ల నాగరాజు, సుఖాసి మహేందర్, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు అండగా నిలబడిన మాతృమూర్తి..

### -బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు

### -ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

కాటారం, జనవరి 3, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అత్యంత ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే స్త్రీల అభ్యున్నతి కొరకు ఎంతగానో కృషి చేసిన మహనీయురాలని, సంఘసంస్కర్త సత్యశోధకు మండలి సహవ్యస్థాపకురాలు, స్త్రీల విద్యా హక్కుల కోసం ఎంతో కృషిచేసిన వీర వనిత, సామాజిక రుగ్మత మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాలకు అండగా నిలబడిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, మాల మహానాడు జిల్లా నాయకులు బొబ్బిలి రాజయ్య, నాయకపోడు సేవా సంఘం జిల్లా నాయకులు న్యాలం మొగిలి, ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభ్యుదయానికి సావిత్రిబాయి పూలే కృషి అనన్యం..

### -గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

### -గురుకులంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు..

కాటారం, జనవరి 3, ప్రభాతవార్త

కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతి కొరకు, బాలికల కొరకు, నిమ్న వర్గాల అభ్యున్నతి కొరకు, అస్పృశ్యతను అంటగట్టడానికి చేసినటువంటి కృషిని గుర్తు చేస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి సావిత్రిబాయి పూలే కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించినటువంటి ప్రేమ స్వరూపిణి, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేస్తూ మహిళల హక్కుల కోసం చేసిన కృషిని కొనియాడారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయినీలకు వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య జూనియర్ వైస్ ప్రిన్సిపల్ బలరాం, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, శ్రీనివాస్, నరేష్, రజనీకాంత్, రాజయ్య, కృష్ణమాచారి, సంతోష్, సంపత్, రాజు, నాగమణి, రజిత, పద్మ, స్వప్న, ఏఎన్ఎం ప్రీతి, పీడి కుడిమేత మహేందర్, పిఈటి మంతెన శ్రీనివాస్, శాలువాలతో సన్మానించారు.

## గోపాలపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోపాలపేటలో సిపిఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 94వ



జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం కార్యదర్శి పేరసాని లక్ష్మి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మహిళా సంఘం నాయకులు దొడ్డపిన్ని నారాయణమ్మ, యల్లంకి లక్ష్మి, సూదా తులసమ్మ, రాధా, విజయమ్మ, చెరుకుమల్లి జ్యోతి, పేరసాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైరాకుశ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని

### రథ యాత్ర సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు దమ్మలపాటి సుధాకర్

*వైరా పట్టణం డిసెంబర్ 3 ప్రభాతవా*

వైరా పట్టణానికి శ్రీ భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అఖిల భారత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రేమ వాహిని రథ యాత్ర వైరాలో ఉదయం 10 గంటలకు శ్రీ అయ్యప్ప హరిహర క్షేత్రం దగ్గర సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం చేరుకుంటుందని వేద సమితి సభ్యులు సత్యసాయి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ తెలిపారు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి



ఉత్సవాలు పురస్కరించుకుని, అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర,తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో వైభవంగా 5/12/2025 తేదీన ప్రారంభమై ఖమ్మం జిల్లాకు 2 జనవరి 2026 తేదీన చేరి 3, 4 తేదీలలో జిల్లాలో అత్యంత వైభవోపేతంగా జరుపుకోవడానికి స్వామి వారి అనుమతి అనుగ్రహం లభించిందని శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెలిపారురథ యాత్ర పర్యటన వివరాలు:3/1/2026 8 00 తిలీ 11 00తిలీజక్కేపల్లిఈశ్వరమాధారం రాజుపేటపేరిక సింగారం11 తిలీ ౖ 100 శిలీకూసుమంచిభోజన విరామం 200ౖ400శిలీకూసుమంచిరాజేశ్వరపురంచెన్నారంనేలకొండపల్లి4 00శిలీ ౖ 500 శిలీనేలకొండపల్లి ౖ ఖమ్మం ట్రావెల్ 5 30శిలీ ౖ 830శిలీ ఖమ్మం టౌన్ లో (నైట్ హాల్ట్ !! ఈశ్వరాంబ ఓల్డ్ ఏజ్ హోమ్ ఫర్ వుమెన్)4/1/20269 00 తిలీ ౖ 10 00 తిలీ వైరా 1000 తిలీ ౖ 1100తిలీతల్లాడ 1100తిలీ ౖ 1200 విఌ జులీ బంజర 1 00 శిలీ సత్తుపల్లి లంచ్ బ్రేక్ 500 శిలీ ౖ 800 సత్తుపల్లి లో హారతి సమర్పణ తదుపరి భద్రాద్రికొత్తగూడెంజిల్లావారికిఅప్పగింతకనుక జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి కన్వీనర్లు, సమితి కార్యవర్గ సభ్యులు, భజనమండలి కన్వీనర్లు, యాక్టివ్ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళా సభ్యులు, భక్తులు, పెద్దలు అందరూ స్వామి వారి ప్రేమప్రవాహిని రథ యాత్ర లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాను..

## మర్రిగూడెం లో అంగన్‌వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ అరెం అచ్చమ్మ

*కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి పిల్లలకు ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విష యం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగం గా కామేపల్లి మండలం మర్రిగూడెం అంగన్వాడి కేంద్రంలో యూనిఫాం పంపి ణీ కార్యక్రమాన్ని సర్పంచ్ అరెం అచ్చమ్మ, వార్డు మెంబర్ దేవేండ్ల నాగేశ్వరరావుశనివారం ప్రారంభించారు. ఈ సందర్భం గా సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ అంగ న్‌వాడి పిల్లలకు ఉచితంగా యూనిఫామ్ పంపిణీ చేయడం ఎంతో శుభపరిణామ మని, దీని ద్వారా పిల్లల్లో విద్యపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వ ము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ అంగన్‌వాడి కేంద్రాలను మరింత బలో పేతం చేయాల్సి న అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వా డి టీచర్ దుగ్గి పాపారాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## గోపాలపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త*




మండల పరిధిలోని గోపాలపేటలో సిపిఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 94వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం కార్యదర్శి పేరసాని లక్ష్మి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మహిళా సంఘం నాయకులు దొడ్డపిన్ని నారాయణమ్మ, యల్లంకి లక్ష్మి, సూదా తులసమ్మ, రాధా, విజయమ్మ, చెరుకుమల్లి జ్యోతి, పేరసాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో ఘనంగా దయానంద్ జన్మదిన వేడుకలు

*తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త*



కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటటంతో పాటు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట కృష్ణవేణి, ఉప సర్పంచ్ కోడూరి సత్యనారాయణ, జంగం రామస్వామి, ప్రధానోపాధ్యాయుడు శర్మ, యన్నం సీతమ్మ పాల్గొన్నారు.

తల్లాడలో….

మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు తల్లాడలో రాయల రాము ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వాలీబాల్ ప్రాంగణంలో కేక్ కట్ చేసిన అనంతరం ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు.

## నేరాలు-దారుణాలు

## దగ్గర బంధువే కాలయముడు

### ఏడో తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులు

### తల్లి ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదు

*దమ్మపేట రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :*

ఆడపిల్లలకు రక్షణగా ఎన్ని కఠిన చట్టాలొచ్చిన లైంగిక వేధింపులు మాత్రం ఆగటం లేదు. చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డా సంఘటన మండలంలో కలకలం రేపింది. దమ్మపేట మండల పరిధిలోని ఒక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థినిపై వారి దగ్గర బంధువు లైంగికంగా వేధిస్తున్నాడని తెలుసుకున్న ఆ తల్లి తల్లడిల్లిపోయింది. సంఘటనపై ఆ బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన సంఘటన ఆడపిల్లల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తుంది. మైనర్లపై ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడితే విడిచి పెట్టే ప్రసక్తి లేదని నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్లు పట్టివేత

*ముదిగొండ ప్రభాత వార్త,*

ముదిగొండ మండల పరిధిలోని గంధశిరి మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ అశోక్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా ఇసుక



రవాణా చేస్తున్న ట్రాక్టర్లు గుర్తించారు. పట్టుబడిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యల్లో పాల్గొనేవారిపై చట్టప్ర కారం కేసులు నమోదు చేస్తామని సీఐ మురళి హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

*బూర్గంపహాడ్ రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పు సాక గ్రామ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు. విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు, 08 సెల్ ఫోన్లు, 08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను, 12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు. పట్టుబడిన నిందితులను బూర్గంపహాడ్ పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## స్కూల్ బస్ బోల్తా ఘటన లో పలువురి పై కేసు నమోదు

*పెనుబల్లి,జనవరి,3ప్రభాతవార్త:*

మండల పరిధిలోనిగణేష్ పాడు గ్రామ శివారులో స్కూల్ బస్సు బోల్తా పడి సంఘటన లో సంఘటనకు బాధ్యులుగా గుర్తించి ఇరువురి మీద కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వీ.ఎం.బంజర్ ఎస్ ఐ ఎన్. వెంకటేష్ తెలిపారు. ఈ సంఘటన లో 107 మంది విద్యార్థులు ఉండగా వీరిలో 9 మందికి రక్త గాయాలు అవ్వగా, మిగతావారు చిన్న చిన్న దెబ్బలతో బయటపడినట్లు తెలిపారు. ఇట్టి విషయంలో స్కూలు బస్సు డ్రైవర్ నిరక్ష ్యం వల్ల ప్రమాదం జరిగినట్టు గుర్తించినట్లు వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన స్కూల్ బస్ డ్రైవర్ ఆళ్ల. నవీన్ పైన మరియు స్కూలు యాజమాన్యం, ప్రిన్సిపాల్ దేశిరెడ్డి. నాగేంద్ర రెడ్డిల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్. వెంకటేష్ తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా

**- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**భద్రాచలం ప్రభాతవార్త :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి



జీవితాలను నాశనం చేసుకోవద్దు అని భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల పాటు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కాటన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని పట్టణంలోని ఏఎంసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్స్ స్క్వాడ్ బృందాలు కూడా పాల్గొన్నాయి. ఇందులో భాగంగా సుమారు 270 ఇండ్లలో సోదాలు నిర్వహించగా సరిగా పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలను, 8 ఆటోలు, 7 ట్రాలీ ఆటోలను సీజ్ చేశారు. అనంతరం కాలనీలో నివసించే స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ



దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, కోడిపందాలు, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్, శ్యాంప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



# వితంతువులకు చీరలు, దుప్పట్ల పంపిణి

**చర్ల ప్రభాతవార్త :** చర్ల మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 80 మంది వితంతువులకు ఉచితముగా చీరలు, దుప్పట్లు పంపిణి చేసారు. జీఎస్ఎస్ చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నం సొలొమోను అధ్యక్షతన చర్ల ఏరియా లోని కొత్తూరు సింగసముద్రం, పూజారి గూడెం, లిల్లీ కాలనీ, దేవనగరం, అంబేద్కర్ నగర్, నాయకుల కాలనీ, పెద్ద పెల్లి, గన్నవరం కాలనీ, అంబేద్కర్ నగర్, రైస్ పేట గ్రామములో ఉన్న వితంతువులకు చర్ల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం చేతులమీదుగా చీరలు, దుప్పట్లు ఉచితముగా పంపిణి చేసారు. ఈ కార్యక్రములో సీనియర్



దైవజనులు వెలగల పేతురు పూజారి లక్ష్మీ ్మనారాయణ ( సొలోమోన్ ), పాస్టర్ ఇరుప ఏసుదాసు, కుషినీ ఆనంద్ రాజు, ప్రభుదాసు, ప్రసాద్, డేవిడ్, మర్రం రూతు, కనితి రిబుక ఏక పౌల్, డేగల యేసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద అనారోగ్య బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ

***చర్ల ప్రభాతవార్త :*** చర్ల మండలం లోని తేగడ పంచాయతీ పరిధిలోని గల మేడివాయ కాలనీకి చెందిన క్యాన్సర్ పేషెంట్ సూదుల పెద్దలక్షి ్మ, డయాలసిస్ పేషెంట్ మడకం భద్రమ్మ లు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మైరుగైన వైద్యం చేయించుకోవడానికి తగినంత ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అట్టి విషయం తెలిసిన కాకర్ల బాబి.. ఆ నిరుపేద కుటుంబానికి ఇరవై ఐదు కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక ముందు కూడా తనవంతుగా నిరుపేదలకు సహాయం చేయడంలో ముందుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్, సర్పంచ్ జమ్ముల



మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి హర్షిని, గ్రామ పెద్దలు ఆళ్ల రామారావు, ఏడుకొండల మురళి, మామిడి రాజు, బిఆర్ఎస్ యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు, సూదుల వెంకటేశ్వర్లు, సూదుల వినయ్, మద్ది లక్షీ ్మ నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# సావిత్రి జ్యోతిరావు బాపులే కృషి ఎనలేనిది

**- భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**




**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** సమాజంలో విద్య ద్వారా మహిళలలో చదువు యొక్క ప్రాముఖ్యతను ప్రాధాన్యతను పెంచేందుకు సావిత్రి జ్యోతిరావు బాపులే ఎనలేని కృషి చేశారని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో సావిత్రి జ్యోతిరావు బాపులే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవాలంటే తప్పనిసరిగా చదువు అనేది ఎంతో ముఖ్యమని, సావిత్రి జ్యోతిరావు బాపులే స్వతగా ఎంతో శ్రద్ధ తీసుకొని మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ముందుకు వచ్చి మహిళలకు విద్యకు సంబంధించిన ప్రాధాన్యతను తెలియజేసి అందరూ చదువుకునేలా మహిళలలో చైతన్యం తీసుకొచ్చిన మొట్టమొదటి మహిళా సావిత్రి జ్యోతిరావు బాపులే అని అన్నారు. ప్రస్తుతం పురుషుడితో సమానంగా చదువుకొని మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ రాగ సుమ, చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి

**చర్ల, జనవరి 3, (ప్రభాతవార్త ):**

స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. హరిప్రసాద్ అద్యక్షత జరిగిన సమావేశంలో సావిత్రి బాయి జీవితం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో విద్యార్థుల సమక్షంలో సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేకంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.






# వైభవంగా రాములోరి రాపత్తు ఉత్సవం

**- స్వామివారి సేవలో తరించిన బోనాల వారసులు**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ అధ్యయనోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్స వాలు (రాపత్తు ఉత్సవాలు) అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి వారు భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ప్రజల వద్దకు బయలుదేరి వివిధ మండపాల వద్దకు వెళ్ళి ఆశీనులు అయ్యి భక్తుల సేవలను పొందడం ఆనవాయితీ. ఈ తరుణంలో శనివారం పట్టణంలోని తాతగుడి శ్రీ గోవిందరాజ స్వామి వారి సన్నిధిలో గోవింద మండపం నందు రాపత్తు ఉత్సవం వైభవోపేతంగా సాగింది. బోనాల శోభనాద్రమ్మ స్ఫూర్తిగా సాగుతున్న ఈ ఉత్సవం 122వ సారికి చేరుకుంది. కాగా శ్రీ స్వామివారి సేవలో బోనాల వారసులైన బోనాల గోపాలకృష్ణ, కుసుమకుమారి దంపతులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు. రావత్తు ఉత్సవాన్ని వీక్షి ం చడానికి వచ్చిన భక్తులందరికి ప్రసాదాన్ని అందజేశారు.

# మోతెగడ్డ ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు కృషి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతెగడ్డ వీరభద్రడి ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. బూర్గంపహాడ్ సొసైటీ మాజీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావుతో కలిసి వీరభద్రుడి ఆలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. గతేడాది వరదలకు కూలిపోయిన గోడ నిర్మాణంతో పాటు కళ్యాణ మండపం నిర్మాణం. చేపడతామని తెలిపారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి వివిధ పనులు చేసినట్లు వివరించారు. ధ్వజస్తంభం నిర్మాణంతో పాటు స్వామి వారికి ఆభరణాలు బహుకరించినట్లు తెలిపారు. ఈ శివరాత్రి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తన కుమారులు ప్రవాస భారతీయులు డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, కుమార్తె డాక్టర్ గొట్టిపాటి అనితారాణి ల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుదే కృష్ణ స్థానికులు ఐతరాజు సీతారామరాజు, సతీష్ ఆలయ అర్చకులు వీరబ్రహ్మేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అడవిమల్లెల గురుకులంలో ఘనంగా మట్టా జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, జనవరి 3, ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని అడవి మల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు, అధ్యాపకుల మధ్య స్థానిక నాయకులు జన్మదిన కేకను కట్ చేశారు.అనంతరం పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినిలు జన్మదిన సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినిలకు కేక్ లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో సిమిలర్ ఎంట్రీ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

## - టెలి కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల అధికారి పి.సుదర్శన్ రెడ్డి







**భద్రాచలం, ప్రభాతవార్త :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్)లో భాగంగా ఫోటో సిమిలర్ ఎంట్రీ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఐటీడీఏ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐటీడీఏ పీవో బి.రాహుల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ సమర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు ( బిఎల్ఓలు) క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలన చేసి, అర్హులైన ఓటర్ల వివరాలు సరిచేసి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు.

# బేతాళపాడులో సూపర్ రెడ్ హాట్ మిరప క్షేత్ర ప్రదర్శన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 3:**

మండల పరిధిలోని బేతాళపాడు గ్రామం పరిధిలో రైతు చౌడం శ్రీనివాసరావు మిరప తోటలో లీడ్ బెటర్ కంపెనీకి చెందిన సూపర్ రెడ్ హాట్ హైబ్రిడ్ వంగడపు రైతు క్షేత్ర ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మిరప సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ విధానాలను రైతులకు వివరించారు. ఏన్కూరు, చంద్రుగొండ జూలూరుపాడు మండలాలకు చెందిన సుమారు 350 మంది రైతులతో



పాటు కంపెనీ ప్రతినిధులు పలువురు క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## - క్షేత్రస్థాయిలో సర్పంచ్ కుంజా వినోద్ పర్యటన

**ములకలపల్లి,జనవరి 3 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించడమే లక్ష్యంగా జగన్నాథపురం పంచాయతీ సర్పంచ్ కుంజా వినోద్ శనివారం విస్తృతంగా పర్యటించారు. పంచాయతీ పరిధిలోని చంద్రుకుంట, రాజాపురం, నర్సాపురం, జగన్నాథపురం గ్రామాల్లో పర్యటించి స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు.

## - తాగునీటి సమస్యపై తక్షణ స్పందన

చంద్రుకుంట గ్రామంలోని పైబజారు ప్రాంతంలో తాగునీటి సరఫరా అందడం లేదని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందిస్తూ, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, రెండు మూడు రోజుల్లోనే కొత్తగా బోరు బావి ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడిని తీరుస్తామని హామీ ఇచ్చారు.

## - డంపింగ్ యార్డ్ పరిశీలన

అనంతరం జగన్నాథపురం డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన సర్పంచ్, అక్కడ నిర్వహిస్తున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే సిబ్బందికి పలు సూచనలు చేశారు. తడి మరియు పొడి చెత్తను వేరు చేయాలని, సేంద్రియ ఎరువుల తయారీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.

## - పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

స్థానిక హైస్కూల్‌ను సందర్శించిన సర్పంచ్, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మరుగుదొడ్ల తలుపులు సరిగా లేవని విద్యార్థులు కోరగా, వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. పాఠశాల ఆవరణలో చెత్త పేరుకుపోకుండా చూడాలని, వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేస్తే పంచాయతీ సిబ్బంది తరలిస్తారని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పాఠశాలలో విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడు పామర్తి కృష్ణ, నాయకులు రామాచారి, కటారపు వెంకట్రావు, యాకుబ్ పాషా,గాదేగోని సతీష్ గౌడ్, కూరం లోకేష్, బైట రాము,కణితి వీరప్రసాద్ మరియు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

## - విద్యార్థులకు దుప్పట్లు, మేకప్ కిట్ల, పంపిణి

**పినపాక,ప్రభాతవార్త,జనవరి 03:** మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలోని ఎంపీపీయస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎంపీట వెంకటేశ్వరరావు పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు,మేకప్ బ్రష్ కిట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని,పెద్దలను గౌరవిస్తూ ఆదర్శ విద్యార్థులుగా మారాలని సూచించారు.సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అయన పేర్కొన్నారు.ఎన్నో అవమానాలు,దాడులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల విద్య కోసం పాఠశాలలు స్థాపించి, సమాజ చైతన్యం కోసం జీవితాన్ని అర్పించిన మహోనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఇక్కడి ప్రజలే నా



పిల్లల అనే భావనతో ఆమె జీవితాంతం విద్యా వ్యాప్తి కోసం పని చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీయస్ పాఠశాల హెడ్‌మాస్టర్ హరి,జిల్లా వ్యవసాయ శాఖ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న,ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు సత్రపల్లి సాంబశివరావు, ఉపాధ్యాయులు ఎల్. రవి,గ్రామస్తులు సత్రపల్లి సారయ్య, పినపాక మండలం పంచాయతీ సెక్రెటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు

**ఖమ్మం జనవరి 03, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే



విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొని, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కుల, మత, వర్ణ వివక్షత అధికంగా ఉన్న ఆ రోజులలోనే సావిత్రిబాయి పూలే బాలికల చదువు కోసం విశేషమైన కృషి చేశారని అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు ఇంకా చక్కగా కృషి చేసి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులు గౌరవ ప్రదమైన స్థానంలో ఉన్నారని, పిల్లలను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. పిల్లలలో నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. సావిత్రి బాయి పూలే అడుగు జాడల్లో నడుస్తూ అందరూ ఉపాధ్యాయులు పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువా, మొమెంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, సెక్టోరల్ అధికారుల బృందం రామకృష్ణ, పెసర ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రూబీ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శివ ముక్కోటి సందర్భంగా గుంటు మల్లేశ్వర స్వామి వారి ఉత్తర ద్వారదర్శనం

## - భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

**ఖమ్మం కల్చరల్ జనవరి 3 ప్రభాతవార్త:** ఖమ్మం ట్రంక్ రోడ్లో గల శ్రీ



గుంట మల్లేశ్వర స్వామి దేవాలయంలో శివ ముక్కోటి సందర్భంగా స్వామివారికి ఉత్తర ద్వార దర్శనం వైభవంగా నిర్వహించారు. స్వామివారిని అమ్మవార్లను పూలమాలతో ముస్తాబు చేసి ప్రత్యేకంగా అలంకరించిన ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం తెల్లవారుజామున 5:00 నుండి భక్తుల కోసం దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి దేవాలయంలో అభిషేకాలు నిర్వహించారు. శ్రీ భ్రమరాబ సమేత శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది శివ ముక్కోటి సందర్భంగా శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనాన్ని తిలకించారు. ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు పుణ్యఫలం లభిస్తుందని భక్తుల నమ్మకంసాయంత్రం7.00 గంటలకు స్వామి వారికి భక్తబృందం శ్రీ లలిత సహస్రనామార్చన చేశారు .7.30 గంటలకు స్వామివారికి పల్లకిసేవ అంగరంగ వైభవంగా నిర్వహించారుపై కార్యక్రమాలాన్నిటిలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఈవో చుండూరు రామకోటేశ్వరావు అర్చకులు దాములూరు వీరభద్ర శర్మ దాములూరు కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# నో పర్మిషన్...

**- పుట్టగొడుగుల్లా ఫర్టిలైజర్ షాపులు...**

**- అధిక ధరలకు మందుల విక్రయిస్తూ అన్నదాతల నడ్డి విరుస్తున్న వైనం**

**- నామమాత్రపు అధికారుల పర్యవేక్షణ...**




**టేకులపల్లి జనవరి 3 ప్రభాతవార్త :**
పంట ఎదుగుదలకు పురుగుల మందులు, అడుగు మందులు కోసం ఫెర్టిలైజర్ షాపులవైపు చూసే పరిస్థితి రైతన్నలది ఇదే ఆసరాగా మండలం వ్యాప్తంగా ఉన్న దుకాణదారులు ఈ కీలక సమయంలో అర్హత లేని వ్యక్తులు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులు అలాగే లేబుల్ లేని నకిలీ పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తూ విక్రయాలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి సరైన నిగా కొరవఅవడంతో నకిలీ ఎరువులు యదేచ్ఛగా మార్కెట్లోకి వస్తుండడం వాటిని కొనుగోలు చేసి నష్టపోతామని రైతులు భయపడే పరిస్థితులు అనేకచోట్ల వ్యవసాయంపై అవగాహన లేని వ్యక్తులు ఫర్టిలైజర్ షాపులు ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఫెయిటిలైజర్స్ షాపులు నిర్వహించేందుకు కొందరు అధికారులను మేనేజ్ చేసి సర్టిఫికెట్లు దొడ్డి దారిన సంపాదించుకొని దర్జాగా షాపులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి వీరు రైతులను సరైన సలహాలు ఇవ్వడం దేవుడేరుగు అధిక ధరలు రైతులను దగ్గర వసూలు చేస్తూ రైతుల నుండి విరుస్తున్నారు పంటలకు అవసరమైన ఎరువులకు బదులుగా నాసిరకం లేదా అధిక ధరల ఎరువులను అంటగడుతున్నారు కొన్నిచోట్ల లైసెన్స్ లేకుండా షాపులు నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- ఇష్టానుసారంగా బయోమందు విక్రయాలు :**

పంట ఎదుగుదల కొరకు ఇష్టానుసారంగా బయోమందులను విక్రయించి అమాయక రైతులను నిండా ఉంచుతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఎమ్మార్పీ 2200 రూపాయల ముందు అని చెప్పి నమ్మిస్తారు కానీ వాస్తవానికి వారు హోల్ సేల్ షాపులలో వారికి వచ్చే ధర 300 రూపాయలు మాత్రమే ఒక్క లీటర్ పురుగుమందు డబ్బాపై 1900 రూపాయల డబ్బులు రైతులను నిండా ముంచి దోపిడీ చేస్తారు ఇది ఒక రైతు తన గోడు వినిపించుకున్న పరిస్థితి.

**- అధికారుల పర్యవేక్షణ :**

మండల పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు నిఘా నిర్వహిస్తున్నప్పటికీ అక్కడక్కడ అర్హత లేని షాపులు పుట్టగొడుగుల్లా వెలుతున్నాయి మండలంలోని కొన్ని గ్రామాలలో ఇవే పరిస్థితిలు రైతులు పంట సమయంలో లాభాల మాట దేవుడు ఎరుగు కానీ వారు పెట్టే పెట్టుబడులు రాని పరిస్థితులలో ఇలాంటి షాపుల నిర్వహిస్తున్న వ్యక్తులపై నిఘా పెట్టి వారిని చెక్ పెట్టాలని పలువురు గోడు వినిపిస్తున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులపై ప్రత్యేక చొరవ


**రుద్రంపూర్, జనవరి 3 ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం ప్రత్యేక చొరవతో కొత్తగూడెం ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్ , గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తప్పనిసరిగా సిఎంపిఎఫ్ / ఈపీఎఫ్ నెంబర్ కలిగి ఉండి వారి నెలసరి జీతం నుండి సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమోంట్ రికవరీలపై దశలవారీగా సంబంధిత అధికారులతో , సిఎంపిఎఫ్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా నెలసరి జీతం (సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమోంట్ రికవరీ) అయి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు . తద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా మార్చి 2024 వరకు సీఎంపిఎఫ్ రికవరీ అమోంట్ తెలియజేయు స్లిప్పులను 2025 నూతన సంవత్సర వేడుకలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. అలాగే 2025 సంవత్సరంలో రికవరీ అయినా అమోంట్ వివరాలను తెలియజేసిన స్లిప్పులను కూడా త్వరితగతిన పంపిణీ చేయుటకు కావలసిన వివరములను సీఎంపీఎఫ్ అధికారులతో చర్చలు జరపడం ద్వారా వీలైనంత తొందరలో మార్చ్/ 2025 వరకు రికవరీ అయిన సీఎంపిఎఫ్ అమోంట్ వివరములు తెలియజేసే సీఎంపిఎఫ్ స్లిప్ లను ఇవ్వడం జరుగుతుంది మరియు రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా సిఎంపీఎఫ్ సికేర్ ఆన్లైన్ పోర్టల్ లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా తమ సమస్సరాంతర బ్యాలెన్స్ను



చూసుకోవడానికి కాంట్రాక్టు ఉద్యోగుల మాస్టర్ డేటా పొందుపరచడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై ప్రాణాలు కోల్పోయినట్లయితే వారికి తప్పనిసరిగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ అయ్యేలా ప్రతి ఒక్కరికి హెచ్డిఎఫ్సి బ్యాంక్ నందు ఖాతా కలిగి ఉండేలా చర్యలు చేపట్టడం జరిగింది. నూతనంగా ప్రవేశపెట్టిన ఈఎస్ఐ సౌకర్యం పై అవగాహన సదస్సు మరియు సభ్యత్వ రిజిస్ట్రేషన్ లను కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బందితో ఈఎస్ఐ సౌకర్యము పై అవగాహన సదస్సును కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కాన్ఫరెన్స్ హాల్ నందు ఈఎస్ఐసి అధికార బృందం హైదరాబాద్ వారిచే అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్క కాంట్రాక్టు తన దగ్గర పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగి ఈఎస్ఐ సౌకర్యాన్ని లబ్ధి పొందేలా చర్యలు చేపట్టారు.

## వార్డు సభ్యుడికి సన్మానం...

**లక్ష్మీ మ్రదేవిపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
మండలంలోని అశోక్ నగర్ కాలనీ గ్రామ పంచాయితీ స్థానిక సంస్థ ఎన్నికల్లో 2 వ వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయినా సందర్భంగా వార్డ్ మెంబర్ సురేష్ ను శనివారం సన్మానించారు. గ్రామ పంచాయితీ ఆఫీస్ లో పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మేరెడ్డి జనార్దన్ రెడ్డికి, మాజీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ కి, 2 వార్డు ప్రజలకు,స్నేహితులకు,శ్రేయోభిలాషులకు ఆయన హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



## గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో బాలికల ప్రవేశంకు దరఖాస్తుల ఆహ్వానం

**- టిజిటిడబ్ల్యూయుఆర్జెసి ప్రిన్సిపాల్ చైతన్య**

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 03,ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యాభ్యాసంకు విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని. అన్నపురెడ్డిపల్లి మండలంలోని టిజిటిడబ్ల్యూయుఆర్జెసి(గర్ల్స్) కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ చైతన్య కోరారు.తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరంలో 5 వ తరగతిలో ప్రవేశంకు నిర్వహించే పరీక్షతో పాటు విద్యాలయంలో 6 వ



తరగతి నుంచి 9 వ తరగతి వరకు సీట్లు ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్షను ఫిబ్రవరి 22 న నిర్వహించబోతుందని. ప్రిన్సిపాల్ చైతన్య తెలిపారు. ప్రవేశపరీక్షకు విద్యార్థినిలు పూర్వ తరగతిని విజయవంతంగా పూర్తి చేసి.తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వెబ్సైట్లో విద్యార్హత ధ్రువీకరుణ పత్రాలతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని.దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ జనవరి 21 అని పేర్కొన్నారు.ప్రవేశ పరీక్షలో విద్యార్థినిల ప్రతిభ ఆధారంగా ఎంపిక జరుగుతోందని.గురుకుల విద్యాలయంలో నాణ్యమైన విద్యా బోధనతో ఉచితవసతి, భోజనసదుపాయం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించబడతాయన్నారు. గురుకుల కళాశాలలో విద్యాభ్యాసంకు ఆసక్తిగల విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## హలో కామ్రేడ్ చలో ఖమ్మం

**- భారీ బహిరంగను జయప్రదం చేద్దాం**

**- సిపిఐ నాయకులు రామ్ చందర్ నాయక్**

**టేకులపల్లి జనవరి 3 ప్రభాతవార్త :**



హలో కామ్రేడ్ చలో ఖమ్మం జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభ జయప్రదం చేయండి. జిల్లా సిపిఐ నాయకులు గూగులోత్ రామ్ చందర్... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా టేకులపల్లి మండల ప్రాంతం నుంచి కదిలి రావాలని కోరారు. దేశంలో నాడు స్వతంత్ర ఉద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ప్రజా సంఘాలకు మహిళలకు విద్యార్థి యువజన రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేణులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను ఎర్ర చొక్కలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్కాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు గోలియా తండా గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడు గుగులోత్ రామ్ చందర్ ను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు ఐలా నాగార్జున చారి ఎజ్జు భాస్కర్ గూగులోత్ శ్రీను దేగల రమేష్ వి సతీష్ టి మధు టి లక్ష్మణ్ సిహెచ్ కోటేష్ ఈ రాధాకృష్ణ జె వెంకన్న జి సోనీ ఈ విజయలక్షి మ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ్ ఎంటర్ ప్రైజెస్ సోలార్ పవర్‌ను ప్రారంభించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, జనవరి 3 ప్రభాతవార్త:**
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాదేవ్ ఎంటర్ ప్రైజెస్ సోలార్ పవర్ ను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. పాల్వంచ నివాసి పెటేటి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎంటర్ ప్రైజెస్ లో సోలార్ కు సంబందించిన సోలార్ పవర్ పానెల్స్, సోలార్ పవర్ ఫెన్సింగ్, 3 హెచ్పి, 5హెచ్పి సామర్థం గల సోలార్ పవర్ పంప్ సెట్స్ లభ్యమవుతాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెటేటి నరసింహారావు, కోండం వెంకన్న గౌడ్, బద్ది కిషోర్, కనగాల నారాయణరావు, పెటేటి నరేష్, మున్నూరుకాపు సంఘం నాయకులు రమణమూర్తి నాయుడు, చిన్నంశెట్టి రంగయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాపురంలో కొనసాగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరం...

**చింతకాని ప్రభాతవార్త జనవరి 3:**

మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం రెండో రోజు కొనసాగిందిజాతీయ సేవా పథకం రెండవ రోజు శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు, పురవీధులలో ఉన్న చెత్తను గుంతల మాయమైన రోడ్లను శుభ్రపరిచారు అనంతరం జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ పిఒ జి మల్లయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జ్యోతిబాపూలే సహకారంతో విద్యలభ్యసించారని అదేవిధంగా సమాజంలో బడుగు బలహీన వర్గాలం బాలికల విద్య కోసం కృషి చేశారని వారు అనేక వివక్షతలు ఎదుర్కొన్నారని అయినా కానీ మహిళల విద్య కోసం పాటుపడిన గొప్ప సాంఘిక సంస్కర్తలని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు ఉష, యశోద ,యుపిఎస్ హెచ్ఎం ఎస్ స్వాతి నీ సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు ,రాంబాబు ,వేణుగోపాల్ పాల్గొన్నారు. సాయంత్రం ఖమ్మం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శీదీ సమ్రీన్ ఉమెన్ ఎంపవర్మెంట్ బేటి బచావో బేటి పడావో పై అవగాహన



కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రస్తుత సమాజంలో బాలురుతో పాటు బాలికలు కూడా సామాజిక మధ్యం ల ద్వారా పెడదారులు పడుతున్నారని ఆడపిల్లలు ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు నమ్మి మోసపోతున్నారని, ఈ వయసులో తల్లిదండ్రుల మాటలు గౌరవించి జాగ్రత్తగా సమాజంలో మెలగాలని అదేవిధంగా చదువుపై దృష్టి సారించాలని వివరించారు, పని ప్రదేశంలో కూడా ఎవరైనా వేధింపులకు గురి చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని , జిల్లాస్థాయిలో ఒక టీం ఉంటుందని ఈ నెంబర్ కి కాల్ చేసిన వెంటనే రక్షి ంచబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఉపసర్పంచ్ జీ నాగమణి వార్డు మెంబర్లు విజయ అరుణ సిహెచ్ మధు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# నర్సింగ్ కళాశాలకు స్థల పరిశీలన..

**- ముందుకొచ్చిన ఎన్నారై బయన బాబు...**

**చింతకాని ప్రభాతవార్త జనవరి 3:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు చింతకాని మండలంకు మంజూరైన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ఏర్పాటు చేసేందుకు అదునైన.. స్థలాన్ని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ శనివారం పరిశీలించారు . ఈ సందర్భంగా స్థలం విరాళంగా ఇచ్చేందుకు సీతంపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బయ్యన బాబు ముందుకు రావడంతో తాసిల్దార్ , కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ పరిశీలనలో సర్పంచ్ ఆళ్ళ మని



వీఆర్వో బాషా , గ్రామస్తులు ఆళ్ల రవీందర్, ఆళ్ల అజయ్, కొత్తపల్లి లక్ష్మణ, నలజాల మధు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దాడులు హత్య రాజకీయాల సంస్కృతి సిపిఎందే

**- అపవాదులను కాంగ్రెస్‌పై వేసేందుకే సీపీఎం ప్రదర్శన**

**- శాంతి ప్రజాస్వామ్య అభివృద్ధిపాలనకు దిక్సూచి భట్టి విక్రమార్క**

**- విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్**



**మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త:** దాడులు హత్య రాజకీయాల కు పెట్టింది పేరు సిపిఎం పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను విమర్శించారు. మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు దశాబ్దాలకు పూర్వం హింసాత్మక విధానాలకు కేంద్రాలుగా ఉన్న ఈ ప్రాంతంలోని గ్రామాలలో నేడు ప్రశాంత వాతావరణ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వెనుకబాటుకు గురైన మధిర నియోజకవర్గంలో పందలకోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో మౌలిక అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు భట్టి విక్రమార్క అన్నారు. గ్రామాలలో శాంతి యుత పరిస్థితులు నెలకొనాలని ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించాలని పెద్దలను గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోవాలని శాసనసభ్యులుగా గెలిచిన తొలి రోజు నుండి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారని నూతి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా మినహా ఏ పరిస్థితుల్లో రాజకీయాలకు ఆస్కారం లేకుండా ప్రజల కోసం పనిచేసే నాయకునిగా ప్రజలు గుర్తించారని, అలాంటి నాయకుని పై సిపిఎం పార్టీ నాయకులు ఏకవచనంతో తూలనాడడం వారి నిరంకుశ ఆలోచన విధానాలకు నిదర్శనం అన్నారు. భట్టి విక్రమార్క పై సిపిఎం పార్టీ చేసిన విమర్శలను మధిర ప్రాంత ప్రజలు సహించరన్నారు. శనివారం మధిరలో ఆ పార్టీ నిర్వహించిన ప్రదర్శన ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజాస్వామ్య శాంతియుత పరిస్థితులకు వ్యతిరేకంగా, తెల్దారుపల్లి పాతర్లపాడు హత్యలను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించేందుకు చేసిన ప్రదర్శనగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. డిప్యూటీ సీఎం గా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల కు సంక్షేమ పాలనను అందించేందుకు చేస్తున్న కృషిలో దిక్సూచిగా ఉన్న భట్టి విక్రమార్క పట్ల సిపిఎం పార్టీ విధానాలను ఇప్పటికైనా మార్చుకోవాలని ప్రజాస్వామ్య పద్ధతిలో అభివృద్ధిలో కలిసి రావాలని నూతి సత్యనారాయణ హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు బండారు నరసింహారావు వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి నాయకులు కర్నాటి రామారావు యన్నం కోటేశ్వరరావు ఎర్రగుంట రమేష్ పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, మునుగోటి వెంకటేశ్వర్లు, రమణ నాయక్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 195 జయంతిని ఘనంగా నిర్వహించిన జిజెసి ఎన్ఎస్ఎస్ యూనిట్

**బోనకల్, ప్రభాతవార్త :**




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమలేని నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పూలమాలలతో ఘనంగా శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ 18 వ శతాబ్దంలో చదువు బ్రాహ్మణేతరులకు అందుబాటులో లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే 1831న మహారాష్ట్రలోని నాయాగవ్ గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చిన్న వయసులోనే (9సం) వివాహం జరగడంతో తన భర్త గొప్ప సంఘసంస్కర్త అయన జ్యోతిబాపూలే అడుగుజాడల్లో చదువును అభ్యసించి, ఆమె తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా అయ్యారు అని తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతితగరం. యశోద మాట్లాడుతూ సావిత్రిబాయి అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య అవసరమని భావించి 1848వ సంవత్సరంలో దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి, సామాజిక అసమానతలు ధిక్కిరించారు, స్త్రీల హక్కుల కోసం కృషి చేసి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు అయ్యారు, బాల్యవివాహాలు, సతిసహగమనం, అనేక మూడవ ఆచారాలు రూపుమాపడం కోసం కృషి చేశారు , ఒక స్త్రీ చదువుకుంటే కుటుంబం మరియు సామాజిక అభివృద్ధి చెందుతారని ఆ మనస్ఫూర్తిగా తీసుకొని మీరందరూ గొప్పగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు దోడ్డ. పద్మావతి మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి అనేక సంఘసంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు, సత్యశోధకు సమాజ్ అనే సంఘాన్ని స్థాపించి సామాజిక అసమానతలను రూపుమాపడం కోసం కృషి చేసిన గొప్ప దంపతులని, ఆమె జీవితాంతం సామాజిక స్పృహతోనే జీవితాన్ని త్యాగం చేసిందని తనకు పిల్లలు లేకపోతే ఒక బ్రాహ్మణ వితంతు పిల్లవాడిని (యశ్వంత్) దత్తత తీసుకొన్నారు. 1890 తన భర్త జ్యోతిరావు పూలే మరణించిన తర్వాత కూడా తన ఆశయాలను కొనసాగించారు. తన భర్తకు తానే చిట్టిని అంటించి గొప్ప మార్పుకి దోదపడ్డారు మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి విజృంభించి లక్షల మంది మనిస్తున్న గాని వారికి వైద్యం చేస్తూ, తనకు ప్లేగువ్యాది సోకి 1897 మార్చి 10వ తేదీన మరణించేంతవరకు సమాజ సేవ కోసం అంకితమైన గొప్ప సహృదయురాలు సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మరియు తోటి మహిళ అధ్యాపకులను పబ్మి.లక్షీ ్మకాంతం, దొడ్డ. పద్మావతి, తగరం. యశోద మరియు బుజ్జమ లను ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతిరావు, గ్రంథపాలకులు అనుముల. మోహన్ అధ్యాపకులు జిడ్డు. జొనాతాన్ బాబు, అలానే. రాజేంద్రకుమార్, ఉన్నం. రామకృష్ణ, మొగలి. రమేష్, సారా. రాజేంద్ర, గుండా. ప్రియ కుమార్ రెడ్డి, ఆళ్లగడప. మురళీకృష్ణ, జస్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# స్కూల్, కాలేజీ బస్సులపై పోలీసుల విస్తృత తనిఖీలు

**ముదిగొండ ప్రభాతవార్త, :** ముదిగొండ మండలంలో పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో స్కూల్ మరియు కాలేజీ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సులకు సంబంధించిన ఆర్‌సీ, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తదితర పత్రాలను పోలీసులు పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ మురళి హెచ్చరించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, అత్యవసర ద్వారాలు, స్పీడ్ గవర్నర్ వంటి భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులను తరలించే వాహనాలు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.




# ఊటుకూరి ధనమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన ఊటుకూరి ధనమ్మ ( 65 )గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు ధనమ్మ చిన్న కోడలు లక్ష్మి పదో వార్డు మెంబర్గా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందారు ధనమ్మ మృతికి గ్రామ సర్పంచ్ తూల్లూరి లక్షీ ్మనరసయ్య, వార్డు మెంబర్లు నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపుతూ ప్రగడా సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.



## ఈనెల 6న బంజారా సర్పంచులు, ఉపసర్పంచ్‌లకు సన్మానం....

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బంజారా సర్పంచులు ఉపసర్పంచ్ లకు ఈనెల ఆరో తారీకు మంగళవారం నాడు జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న బంజారా సర్పంచ్లు, ఉప సర్పంచ్లు దంపతులుగా హాజరై సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి బంజారా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు స్థానిక వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు,



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల సంఘాల నాయకులు, జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల గ్రామ స్థాయి నాయకులు ఈ కార్యక్రమానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, బంజారా సంఘాల జేఏసీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ కేశవ నాయక్, ట్రెజరర్ బానోతు రమేష్ నాయక్, సాదు సంఘాల జిల్లా అధ్యక్షులు జేఏసీ నాయకులు, బానోత్ గణేష్ సాదు, మహిళా కో కన్వీనర్ బట్టు మంజుల తేజావత్ రాములు నాయక్. జేఏసీ కో కన్వీనర్లు, గుగులోత్ చందర్, గుగులోతు బద్రు, బానోత్ మోహన్, లావుడియా హనుమంతు, మాలోత్ గాంధీ, సోషల్ మీడియా ఆర్గనైజర్ గుగులోత్ వినోద్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పాల్వంచలో పడకేసిన పారిశుద్యం...

**- పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించాలి...**

**- బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన**

**కొత్తగూడెం టౌన్, జనవరి 3 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని బీజేపీ పార్టీ ఆరోపించింది. పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలపై బీజేపీ పార్టీ తరపున అనేకసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ, గతంలో ఇచ్చిన ఫిర్యాదు పత్రాల ప్రతులను మున్సిపల్ కార్యాలయం గోడలకు అంటించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... పాల్వంచ పట్టణంలో ప్రధాన రహదారులకే పరిమితమై పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని, కానీ చాలా కాలనీల్లో డ్రైనేజీ శుభ్రం చేయకపోవడం, సీసీ రోడ్ల వెంబడి పెరిగిన మొక్కలు తొలగించకపోవడం, బ్లీచింగ్ చల్లకపోవడం, కుక్కలు కోతుల పట్టివేత జరగకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. అలాగే మిషన్ భగీరథ పనుల వల్ల పాడైన సీసీ రోడ్ల



మరమ్మత్తులు చేయకపోవడం, రోజువారీ చెత్త సేకరణ లోపించడం, తాగునీటి సమస్య, వీధి లైట్ల సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని అన్నారు. పాల్వంచ పట్టణం గత కొన్ని సంవత్సరాలలో గణనీయంగా విస్తరించిందని, ఇళ్ల సంఖ్య, కాలనీల సంఖ్య, జనాభా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెరగలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి, అన్ని కాలనీల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ప్రజల సహకారంతో ప్రత్యేక ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపాక శ్రీనివాస రావు, లక్ష్మణ్, వీరన్న, రమేష్, జలీల్, రాములు, వినయ్, రామినాయుడు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, జనవరి 3 (ప్రభాతవార్త):**



దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యాలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతీ ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, భూక్యా కవిత, నీలా, ఇస్లావత్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**- స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య**

**పాల్వంచ టౌన్, జనవరి 3 (ప్రభాతవార్త):**
సంఘసంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య అన్నారు. పాల్వంచ పట్టణంలో ..స్వేరోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను వివరించారు. చీకటిలో మగ్గుతున్న మహిళల జీవితాలలో వెలుగులు నింపిన ఓ గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే కొనియాడారు, వారి జీవితంలో ఎన్నో కష్టనష్టాలను వివక్షతను ఎదుర్కొన్న రేపటి తరానికి ఇటువంటి దుస్థితి ఉండకూడదని ఇదంతా కూడా చదువు తోటే సాధ్యమని మొట్టమొదట పాఠశాలలను మహిళల కోసం ఏర్పాటుచేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు. జిల్లా అధ్యక్షుడు జైభీమ్ రవిందర్ మాట్లాడుతూ... మహారాష్ట్ర సతార జిల్లాలో నయాగావ్ అని



గ్రామంలో 1831 జనవరి మూడో తారీఖున అంటే ఈ రోజున ఒక రైతు కుటుంబంలో జన్మించిన సావిత్రిబాయి పూలే ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని, ఆమెపై భౌతికంగా దాడులు జరిగిన, మానసికంగా శారీరకంగా హింసించిన, మొక్కవోను ధైర్యంతో, మహిళల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డారు. 1948 మే 12న దేశంలో మొట్టమొదటి బహుజన పాఠశాల ప్రారంభించారని, ఆ పాఠశాలకు తానే ఉపాధ్యాయురాలుగా, ఎందరో విద్యావంతులను తయారు చేశారని, తల్లి సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే తమ జీవితాలను త్యాగం చేసి ఎందరికో వెలుగులని ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ స్వేరో ఇశం శేషు , లాయర్ అశోక్, కిషోర్, దస్తగిరి, సంజయ్, రవి, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

## రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి జయంతి

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండి విద్య పట్ల మొక్కలతో ఉపాధ్యాయురాలిగా దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా నియమితులయ్యారని, మహిళల గౌరవాన్ని కాపాడటానికి సామాజిక కార్యకలాపాలు నిర్వహించాలని సతీ సాగమనం, బాల్యవివాహాలను నిర్మూలించారన్నారు. మహారాష్ట్రలోని బాలికల పాఠశాల ఏర్పాటు చేశారని, సావిత్రిబాయి పూలే మంచి రచయిత కూడా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , కళాశాల ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## 69వ జాతీయ కబడ్డీ పోటీలకు 33 జట్లు రిజిస్ట్రేషన్ పూర్తి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, జనవరి 3 (ప్రభాతవార్త):**
పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 7వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్ 17 బాలుర విభాగంలో నిర్వహించబడనున్నాయని, మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బీహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలీ మరియు డామన్ డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్), సీబీఎస్ఈ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్‌సీఈ, విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ జాతీయ క్రీడా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత పెంచేలా సంబంధిత శాఖలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు.

# ప్రముఖ కొల్లాబెరాకు 24 మంది ఎస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 3, ప్రభాతవార్త:**

ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్ , డిజిటల్ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబెరా కంపెనీ కి తమ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో జరిగిన కంపెనీ ప్రాంగణ నియామకాలలో ఆయన మాట్లాడుతూ విప్లవాత్మక మార్పులు జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో పెరుగుతున్న డిజిటల్ సేవల దృష్ట్యా రాసున్న రోజులలో మరింత ఆదరణ ఉంటుందని అని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అమెజాన్, హెచ్.సి.ఎల్ వంటి కంపెనీలకు క్లయింట్స్ గా కలిగిఉండటమే కాకుండా ఫార్చ్యూన్ 100 కంపెనీలలో 59 శాతం సంస్థలకు డిజిటల్ సేవలు అందించటంలో ఈ కంపెనీ భాగస్వామిగా ఉందని తెలిపారు.డేటా ఇంజనీరింగ్, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి ఆధునిక రంగాలలో డిజిటల్ సొల్యూషన్స్ అందిస్తున్న ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబెరాకు తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ



అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య , ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్ కుమార్ , కొల్లాబెరా డిజిటల్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ దృవ్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫౌండేషన్ కీలకం

**- చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య**

**- శ్రీ చైతన్య ఒలంపియాడ్ విద్యార్థులకు ఘనంగా సన్మానం**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి3, ప్రభాతవార్త:**

మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో 2022 -23 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులకు 2025-26 జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ ద్వారా వివిధ ఇంజనీరింగ్ (ఐ.ఐ.టి/ ఎన్.ఐ. టి) కళాశాలలో చేరిన సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన అభినందన సభలో మండల అధికారిని శైలజలక్ష్మి ్మ , శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య పాల్గొన్నారు. ఒకే పాఠశాల నుంచి 24 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి వంటి విద్యాసంస్థల్లో ఎంపిక కావటం చాలా గర్వకారణం అని, విద్యార్థులకు గొప్ప పునాది ఇచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ బ్యాచ్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రస్తుతమున్న విద్యార్థులు కూడా




మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. సి.ఓ.ఐ.పీ.ఎల్ ప్రోగ్రామ్ నుంచి 73 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైనటువంటి ఇంజనీరింగ్ కళాశాలలో చేరడం జరిగిందని, పాఠశాల విద్య నుండే విద్యార్థులకు తగిన ఫౌండేషన్ ఇవ్వడం వల్ల ఈ ఘనత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం. చేతన్ మాధుర్ ప్రిన్సిపల్ టీ.ఎల్. యన్. శర్మ ,కోఆర్డినేటర్ కృష్ణారావు, ఐపీఎల్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి మరియు ఎం.ఎస్.ఎన్, డీన్ కె.వి.ఆర్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 15 రోజులలో జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణ చర్యలు పూర్తి**

**- ఏ.ఐ. సాంకేతికతో రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగానికి చెక్**

**- ఎన్టీఆర్ జంక్షన్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ఏర్పాటు**

**- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జనవరి 03, ప్రభాతవార్త :**

జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో గత 3 సంవత్సరాలలో సుమారు 3200 పైగా ప్రమాదాలు జరిగాయని, 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగు తున్నట్లు గుర్తించామని తెలిపారు. జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రీప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు రాబోయే 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో



ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జంక్షన్ల వద్ద భారీ వాహనాలు టర్నింగ్ సమయంలో రోడ్డు ఆక్రమణల వల్ల ప్రమాదాలు అవుతున్నట్లు గుర్తించామని, వెంటనే అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు సైడ్ డస్ట్ వల్ల వాయు కాలుష్యం అధికం అవుతుందని, దీని నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో రోడ్ల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తున్న పెద్ద, చిన్న వ్యాపారాలను తొలగించాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ అనుమతి లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నగరంలో రోడ్లపై ఎక్కడ పార్కింగ్ చేయడానికి అనుమతించవద్దని, నో పార్కింగ్ ప్లేస్ లో పార్కింగ్ చేసే వాహనాలకు నిబంధనల ప్రకారం జరిమానా విధించాలని, తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల వాహనాలు సీజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో వీలైనంత మేరకు ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రించాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్ కు పేయింటింగ్ వేయాలని, పని చేయని సిగ్నల్స్ ల మరమ్మత్తు వెంటనే చేపట్టాలని, జనవరి 15 నాటికి జిల్లాలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైన్ షాప్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత షాప్ ఓనర్ కు ఉంటుందని, రోడ్డు పై వాహనాలను పార్కింగ్ చేయరాదని అన్నారు. వర్షాకాలం అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా పని చేసి గుంతల పూడ్చివేత కార్యక్రమం పూర్తి చేసిందని, ప్రస్తుతం లైన్ మార్కింగ్ చేస్తుందని, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలు కూడా గుంతల పూడ్చివేత పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో మీడియన్ పై ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను 4 రోజులలో శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ బస్సుల ఫిట్ నెస్ తో పాటు ఓవర్ లోడింగ్ కాకుండా చూడాలని అన్నారు. విద్యా సంస్థల బస్సు వెనక్కి రాష్ డ్రైవింగ్ చేస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలిపే ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్లు, పోలీస్, ఆర్ అండ్ బి., రవాణ, విద్యా శాఖ, నేషనల్ హైవే, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## త్రివేణిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 3 ప్రభాతవార్త:**



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో శనివారం సావిత్రిబాయి చిత్రపటానికి త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, కవయిత్రి, మహిళా హక్కుల పోరాటయోధురాలు, ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాల ప్రారంభించారని, అంటరానితనం, బాల్య వివాహాలు, వితంతువుల దుస్థితి వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, విద్య ద్వారా మహిళలను, దళితులను చైతన్యవంతులను చేశారని కొనియాడరు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ , సిఆర్ఓ మురళీకృష్ణ, ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు..

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.



# వెంకటాపురం గ్రామంలో పర్యటించిన ఎంపీడీ

## - పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా నిర్మించాలని కోరిన సర్పంచ్



**అశ్వాపురం, ప్రభాతవార్త, 03 జనవరి 26 :**
అశ్వాపురం మండల ఎంపీడీఓ ముత్యాలరావు శనివారం వెంకటాపురం గ్రామాన్ని సందర్శించారు.సర్పంచ్ మడకం మూలమ్మ కార్యదర్శి కోడి నరేందర్ తో కలిసి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయుటకు స్థలాన్ని పరిశీలించారు.సర్పంచ్ మడకం మూలమ్మ విజ్ఞప్తి తో గ్రామపంచాయతీలో అసంపూర్తిగా నిర్మాణంతో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మూలమ్మ గ్రామపంచాయతీ కార్యకలాపాలకు ప్రజల సౌకర్యం కొరకు భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని నిర్మాణం పూర్తి అయ్యేటట్లు తగువిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ని కోరారు.అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ఏజెన్సీ గ్రామం కావున నిధులు ఎక్కువగా మంజూరు చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మడకం భద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పి ధరలకే మద్యాన్ని విక్రయించాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్



**అశ్వాపురం, ప్రభాతవార్త 03 జనవరి 26:**
అశ్వాపురం మండలంలో విచ్చలవిడిగా అధిక ధరలతో మద్యాన్ని వైన్స్ నిర్వాహకులు అమ్ముతున్నారని,వైన్స్ షాపులలో కొన్ని రకాల బ్రాండ్ లను అందుబాటులో ఉంచకుండా సిండికేట్ గా ఏర్పడి ఆ బ్రాండ్ లను సిండికేట్ లో అందుబాటులో ఉంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ ఎం ఆర్ పి రేటు కంటే అధికంగా బెల్టు షాపులకు విక్రయిస్తున్నారని,దీనితో మద్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, తక్షణమే సంబంధిత ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి సిండికేట్లను మూసివేసి వైన్ షాపుల్లో అన్ని రకాల బ్రాండ్లు ఎం ఆర్ పి ధరలకే మద్యం ప్రియులకు అందుబాటులో ఉంచాలని అధికారులను డిమాండ్ చేశారు.లేని యెడల సంబంధిత కార్యాలయాల ఎదుట,ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేస్తామని హెచ్చరించారు.

# ఆటో కార్మికుల అరెస్టులు అప్రజాస్వామికం

## - ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
## - సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి
## - యూనియన్ నాయకుడు భాగవతపు సతీష్



**అశ్వాపురం, ప్రభాతవార్త 03 జనవరి 26:**
ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఆటో కార్మికులని, యూనియన్ నేతలని అరెస్టు చేయటం సరికాదని,ఈ అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని,అశ్వాపురం ఆటో యూనియన్ నాయకులు భాగవతపు సతీష్ యూనియన్ నేతల అక్రమ అరెస్టును ఖండించారు .ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఛలో అసెంబ్లీకి ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో సంఘాల నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయడంతో అశ్వాపురం లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా,ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి ఆటో డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని వారుఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రోజుకు 1,000 రూపాయల వరకు సంపాదించే డ్రైవర్లు, ప్రస్తుతం పగలు, రాత్రి కష్టపడినా 300 రూపాయలు కూడా సంపాదించలేని దుస్థితిలో ఉన్నారని తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు తాళలేక,అప్పుల ఊబిలో చిక్కుకుని ఇప్పటికే వందలాది మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏటా 12,000 నగదు సాయం అందిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు.న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేసేందుకు సిద్ధమైన తమను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో కార్మికులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల కోసం వెంటనే ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, మానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ప్రతి డ్రైవర్‌కు 12,000 ఆర్థిక సాయం అందించాలని,ఉచిత బస్సు పథకం వల్ల ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు నెలకు 10,000 భృతి కల్పించాలని,ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సిపిఐ ప్రచార జాతాను విజయవంతం చేయండి

## - సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్



**అశ్వాపురం, ప్రభాతవార్త 03 జనవరి 26 :**
జనవరి 18వ తారీఖున ఖమ్మం లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 3వ తేదీన చర్లలో ప్రారంభమైన ప్రచార జాతా భద్రాచలం,బూర్గంపాడు, సారపాక మీదుగా మొండికుంట మీదుగా అశ్వాపురం నకు 4వ తేదీ ఉదయం 9 గంటలకు చేరుకొని మొండికుంట సిపిఐ కార్యాలయం దగ్గర మరియు అశ్వాపురం మెయిన్ సెంటర్లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ ప్రచార జాతా ను విజయవంతం చేయాలని,సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా పెద్ద ఎత్తున 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ను ఖమ్మంలో నిర్వహించనున్నామని,దీనికోసం జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రచార జాతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని విజయవంతం చేయాలని జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరుగు బహిరంగ సభకు అశ్వాపురం మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే పాయం

## - పినపాక అభివృద్ధిపై ఎమ్మెల్యే పాయంకు సీఎం అభినందనలు




**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున సీఎంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సమర్థవంతంగా పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేకంగా అభినదలు తెలిపారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయం అని సీఎం ప్రశంసలు కురిపించిన్నట్లు తెలిపారు. అదేవిధంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ను కూడా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చ జరిగినట్లు, పినపాక నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించనున్నదనే విశ్వాసాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వ్యక్తం చేసి సీఎం, టీపీసీసీ అధ్యక్షుల ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

## - ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం
## - సిఐ వెంకటేశ్వరరావు

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 03:**





జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 సందర్భంగా ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు శనివారం ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు,డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సి ఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ సురేష్ పాల్గొని రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు.జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.ప్రైవేటు పాఠశాలల బస్సులు,వాహనాల ఫిట్‌నెస్ ఎప్పటికప్పుడు సరిగా ఉండేలా తనిఖీ చేసుకోవాలని యజమాన్యాలకు సూచించారు.పది నిమిషాలు ఆలస్యమైనా సరే వేగం పెంచకుండా, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు.డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని,ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ ఆఫ్‌లో ఉంచాలని ఎస్ఐ సురేష్ అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

## - మహిళ ఉపాధ్యాయినిలను సన్మానించిన సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త 03 జనవరి 26 :** దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మొండికుంట ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించిన సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల బతుకుల్లో వెలుగులు నింపి ఆడపిల్లల చదువుల కోసం ఎంతో పోరాటం చేసి స్త్రీ అంటే వంటింటికే పరిమితం కాదు అనే నినాదాన్ని సమాజానికి చాటుతూ అంటూ అనేక అవమానాలు పడుతూ చీకటి బతుకుల్లో వెలుగులు నింపి భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయి పాఠశాలలు స్థాపించిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహనీయురాలు అన్నారు.అటువంటి మహనీయురాలి జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఇల్లందు మార్కెట్ కమిటీ అభివృద్ధి సమీక్ష సమావేశం

**- చైర్మన్ బానోత్ రాంబాబుకు సన్మానం**

ఇల్లందు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త:





ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ ఆదాయవ్యయాలు, అభివృద్ధి పనులు, పాలకవర్గ నిర్ణయాలపై విస్తృత చర్చ జరిగింది. రాష్ట్ర మార్కెట్ చైర్మన్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన బానోత్ రాంబాబును పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ గౌరవ పదవి దక్కడంపై అందరూ హర్షం వ్యక్తం చేశారు. 2025 సంవత్సరానికి సంబంధించిన ఆదాయ మార్గాలు, ఖర్చులపై సమీక్ష జరిగింది. చైర్మన్ బానోత్ రాంబాబు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక కృషితో మార్కెట్ అభివృద్ధికి భారీ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో చేపట్టే పనుల వివరాలు సభ్యులకు విశదీకరించారు. ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్‌ను ఆదర్శవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ డైరెక్టర్ భుక్యా అశోక్ రాజీనామాను పాలకవర్గం ఆమోదించింది. కొత్త డైరెక్టర్ నియామకంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య నిర్ణయమే అంతిమమని, ఆయన ఆమోదంతోనే ఎంపిక చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, గ్రేడ్3 సెక్రెటరీ నరేష్, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, డైరెక్టర్లు మాళోత్ బావుసింగ్, బొల్లి రాజు, కుంజా వసంతరావు, గుగులోత్ గ౹బు, ఊకె బుచ్చయ్య, బానోత్ జింకు, భుక్యా శివలాల్, జిగట వెంకన్నల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

ఇల్లందు అర్బన్, జనవరి 03, ప్రభాతవార్త:







రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను సింగరేణి ఉన్నత పాఠశాల ఇల్లందునందు ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు , మహిళా సాధికారతకు కృషి చేసినటువంటి మహిళా మణి, అందరికీ ఆదర్శవంతమైన మహిళ , తన భర్త జ్యోతిబాపూలే ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా విద్యావంతురాలై సమాజంలో మహిళల హక్కుల కోసం, మహిళల చదువు కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన టువంటి వీరవనిత ఎన్నో కష్టాలకు ఓర్చి తన జీవితమే ఎందరికో ఆదర్శంగా నిలిచినటువంటి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత, మహిళా సాధికారతకు తన భర్త జ్యోతిరావు పూలే ఆధ్వర్యంలో ఎంతో కృషి చేసినటువంటి జ్యోతిబాయ్ పూలే సేవల్నిగుర్తు చేసుకుంటూ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బి రవీందర్ , ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ శజి ధనలక్ష్మి , ఎన్సిసి మాస్టర్ ఏ. రాజా గౌడ్ , ఎండి జరీనా గారు, తెలుగు ఉపాధ్యాయులు శ్రీమతి టీ జోష్ణ , ధనలక్ష్మి లావణ్య బోధన బోధనేతర సిబ్బంది, పదో తరగతి విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, జనవరి 03, ప్రభాతవార్త:

జనవరి 5,6,7తేదీలలో వరంగల్ లో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు)తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లందు పట్టణంలో జగదాంబసెంటర్ నుండి పాతబస్టాండ్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పి డి ఎస్ యు మాజీ పూర్వ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి కొక్కు సారంగపాణి, పి డి ఎ స్ యు జిల్లా నాయకులు గంగాధర గణేష్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధన, సమ సమాజ స్థాపన లక్ష ్యంగా పనిచేస్తున్న పి డి ఎస్ యు విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి15శాతం నిధులు కూడా కేటాయించలేదని విమర్శించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం మరోవైపున విద్యార్థులకు బస్సు పాసుల ధరలను అమాంతం పెంచి పేద, మధ్యతరగతి విద్యార్థులపై అదనపు భారం మోపిందని విమర్శించారు. ఈనేపథ్యంలో వరంగల్ లో జరుగుతున్న పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలో విద్యార్థుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలను తీవ్రతరం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ మహాసభలను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులులక్షీ ్మనరసింహ, రామ్ చరణ్, అయూష్, యాసర్, అఖిల, శృతి, నవ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు నిర్వహణ

ఇల్లందు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త:



భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఇల్లందు గ్రామంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీసీ సంఘం నాయకుడు సింగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలేను దేశ మొట్టమొదటి టీచరమ్మగా కొనియాడారు. అగ్రకుల మహిళలు కూడా బయటకు రాలేని ఆ రోజుల్లో దళిత, బహుజన బాలికలకు విద్యను అందించడానికి మొక్కవోని ధైర్యంతో ముందుకు వచ్చిన ఆమె చరిత్రను గుర్తుచేసుకున్నారు. ఎన్ని ఇబ్బందులు, అవమానాలు ఎదురైనా పిల్లలకు చదువు చెప్పడంలో ఆమె చూపిన అజరామర ధైర్యాన్ని కార్యక్రమంలో పాల్గొన్నవారు కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, సావిత్రిబాయి పూలేను ఇవాల్టికీ మొట్టమొదటి పంతులమ్మగా గుర్తిస్తున్నామని, ఆమె పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ భారత్ బీసీ పోరాట వేదిక నాయకులు వెలిమిచెట్టి వీరన్న, వాడపల్లి భాస్కర్, పరుచూరి వెంకటేశ్వర్లు, గట్ల అశోక్, వెన్ను నాగులు, రాజారాం, ఎస్. కే. జానీ, కోడేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పురపాలక ఎన్నికలకు సమరశంఖం

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

ఇల్లందు, జనవరి 3, ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో భారత్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు ముమ్మరం చేశాయి. ఇల్లందు మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ శనివారం విస్తృత పర్యటన నిర్వహించి పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్‌తో కలిసి 3, 4, 5, 6 వార్డుల్లో పర్యటించిన హరిప్రియ నాయక్... స్థానిక నాయకులు, కార్యకర్తలతో గల్లీ గల్లీ తిరిగి ప్రజలయోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్... గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో ఇల్లందు మున్సిపాలిటీలోని 24 వార్డులనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించామని, ప్రధాన కూడళ్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇల్లందు ప్రధాన రహదారి అభివృద్ధి, బస్ డిపో నిర్మాణం, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తమ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైనట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి కేసీఆర్, కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహకారం కీలకమని కొనియాడారు.

**- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ మాత్రమే**

ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమైందని హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. రాబోయే పురపాలక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబార్, ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహిళా విభాగం అధ్యక్షురాలు నెమలి ధనలక్షి ్మ, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, ఎలమందల వాసు, వీణ, తోట లలిత, శారద, కడకంచి పద్మతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజన విభాగంప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి

**- స్థానిక నాయకుల డిమాండ్**

ఇల్లందు, జనవరి 3 , ప్రభాతవార్త: సింగరేణి సంస్థ జెకె5 ఓసి పొడగింపు పూసపల్లి ప్రాజెక్టులో నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని మాజీ ఎంపీటీసీ పూనం సురేందర్, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి, విజయలక్షి ్మ నగర్ ఉప సర్పంచ్ గుడేల్లి రేణుకలు డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా వారు మాట్లాడారు. 21 పిట్ ఏరియాలోని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఓసి ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు నిర్మించి అభివృద్ధి చేయాలని కోరారు. సొంతఇళ్లనిర్మించుకున్నవారికి ప్రభుత్వం నుంచి ఇంటి పట్టాలు ఇప్పించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాడెం సామ్రాజ్, ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, ధనసరి రాజు, ఉపేందర్, బాణోత్ హరిసింగ్, నెమిళ్ల అజయ్, సౌజన్య, సునీత, వట్టం రాజు మోహన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ప్రారంబమైన క్రీడా పోటీలు

## ముఖ్య అతిదిగా హాజరైన జిల్లా కలెక్టర్

అశ్వారావుపేట రూరల్, జనవరి 3 ప్రభాతవార్త:

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజుల పాటు జరగబోతున్న విశ్వ విద్యాలయ స్థాయి ఆటల పోటీలు శనివారం ప్రారంభించబడ్డాయి. ఈ క్రీడాపోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై డీన్ అఫ్ స్టూడెంట్స్ అఫైర్స్, డాక్టర్ చల్లా వేణుగోపాల రెడ్డితో కలిసి క్రీడలను ప్రారంబించారు. విద్యార్థులను ఉద్దేశించి ంచి కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయంలో చాలా ముఖ్యమైన, శక్తివంతమైన వృత్తి అని, సాంకేతికత సాయంతో వ్యవసాయంలో అతి త్వరలోనే చాలా మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. సగటు రైతు ఒక ఐఏఎస్ అని ఐకెఎస్ అంటే ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీస్ అని కితాబునిచ్చారు. ఇలాంటి వ్యవసాయానికి సాయం చేసే అవకాశం ఉన్న విశ్వవిద్యలయ విద్యార్థులు, అధ్యాపకులు చాలా అదష్టవంతులని పేర్కొన్నారు. ఆటల్లో కేవలం గెలుపోటములే కాక పాల్గొనడం ముఖ్యం అని, ఈ కార్యక్రమాన్ని ఒక పోటీలా మాత్రమే కాకుండా ఒక అభ్యసన లా ఒకరినుంచి ఒకరు నేర్చుకోవాలని అన్నారు. గౌరవ అతిధి చల్లా వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల వల్ల విద్యార్థుల్లో క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం క్రీడా సూర్తి అలవడుతుందని. విశ్వ విద్యాలయ స్థాయిని అంతర్జాతీయ స్థాయి కి తీస్కొని వెళ్లాల్సిన బాధ్యత విద్యార్థుల మీద ఉందని పేర్కొన్నారు. మనకి పండగ ముందే వచ్చిందని, ఈ నాలుగు రోజుల పాటు జరగబోయే ఆటల పోటీల నివేదిక ను యూనివర్సిటీ అబ్జెర్వర్ డాక్టర్ మధుసూధన రెడ్డి పొందుపరిచారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయం పరిధిలోని 13 కళాశాలల నుండి 467 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్, ఆఫీసర్ ఇంచార్జి అఫ్ స్టూడెంట్స్ యాక్టివిటీస్ డాక్టర్ ఎం రామ్ ప్రసాద్ గారు సమన్వయ పరచగా విద్యార్దులు, అద్యాపకులు పాల్గొన్నారు.








## వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

దమ్మపేట, జనవరి 3 ప్రభాతవార్త

వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురష్కరించుకొని దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన దారులకు శనివారం నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో హెల్మెట్ ధరించని, వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న వాటిని గుర్తించి అట్టి 30 వాహనాలకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా వారికి రోడ్డుభద్రత, ప్రస్తుత సమయంలో హెల్మెట్ యొక్క ఉపయోగం తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు, ప్రమాణాలు పాటించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ బాలస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సాధికారతకు పూలే నిలువుటద్దం

అశ్వారావుపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త:

మహిళ సాధికారతకు దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నిలువుటద్దం అని సిపిఎం జిల్లా నాయకులు కె పుల్లయ్య పేర్కొన్నారు. పూలే జయంతి సందర్బంగా మండల కేంద్రం అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లో పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ పూలే జయంతిని మహిళ టీచర్స్‌డేగా జరపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, ప్రసాద్, గంగరాజు, వెంకటేశ్వరావు, ముత్తమ్మ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, జనవరి 3 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ శాఖ ఆద్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. శనివారం స్తానిక ప్రధాన సెంటర్‌లో ఎస్ఐ యయాతి రాజు వాహన దారులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, నెంబర్ ప్లేట్ లేకపోతే జరిగే పరిణామాలు, చట్టపరమైన చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.






## జిపిఓల అధ్యక్షుడిగా చందర్రావు

దమ్మపేట రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :



దమ్మ పేట మండల జిపిఓల అధ్యక్షుడిగా తోలేం చంద్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిపిఓ ల నూతన కమిటీఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షురాలుగా పూజారి వీరభద్రమ్మ, కార్యదర్శిగా వెలవెల అనంతమ్మ, ట్రెజరర్ గా పూనేం రామకృష్ణ, గౌరవ సలహాదారులుగా కుంజ పాపయ్య, సభ్యులుగా పూనం వెంకటలక్షి ్మ, సూరయ్య, రెడ్డి నరసింహారావు, పూరి వెంకటేశ్వరరావు, సున్నం భీమయ్య, కంది మల్ల శ్రీనివాసరావు, పుట్టి గోపయ్య ఎన్నికయ్యారు.

## రాష్ట్ర ఐడిసి ృచెర్మన్‌ను కలిసిన దమ్మపేట నాయకులు

దమ్మపేట, జనవరి 3 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐడిఇ ృచెర్మన్ మువ్వ విజయబాబును దమ్మపేట నూతన పాలకవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన



సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ల చిన్న, సాయిల నర్సి, రొయ్యల కుమార్‌లు కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మువ్వ విజయబాబును దమ్మపేట చెరువులు అభివృద్ధికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మువ్వ త్వరలోనే చెరువుల అభివ ద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## రెండఉ కార్లు ఢీ ముగ్గరికి గాయాలు

తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త

అంబేద్కర్ నగర్ వద్ద శనివారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఖమ్మం తరలించగా పోలీసులు వాహనాలను స్టేషన్‌కు తరలించారు.



# రహదారిని కమ్మేసిన పొగ మంచు..

**దట్టంగా కురుస్తున్న మంచు.**

**దగ్గరికి వచ్చేదాకా కనిపించని వాహనాలు.**

**అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలకు అవకాశం.**

ఏన్కూరు,జనవరి 03, ప్రభాతవార్త :

వెన్నులో వణుకు పుట్టించే చలికి పొగ మంచు తోడైంది.రాత్రి నుంచి ఉదయ ము 8:00గంటల దాకా మంచు కురుస్తుంది.రహదారిని మంచు కమ్మేస్తుంది. దీంతో జనాలు శ్వాస సంబంధ సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ద ట్టంగా కమ్ముకున్న మంచులో ఇల్లు కనిపించడం లేదు.దగ్గర..దగ్గర ఉన్న మ నిషికి..మనిషి కనిపించని పరిస్థితి నెలకొంది.దీంతో రోడ్డుపై వెళుతున్న వాహ నదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పొగ మంచు కారణంగా వాహన దారులకు తిప్పలు తప్పడం లేదు..రోడ్లపై దట్టంగా పొగ మంచు కమ్ముకోవడ ముతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.100 నుంచి 200 మీటర్ల వరకు రోడ్డు కనిపించడం లేదు.నిరక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంది.పొగ మంచు కురిసిన వేళ తగిన జా గ్రత్తలు పాటిస్తే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.పొగ మంచుతో ఎదు రుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహన దారులు లైట్లు వేసుకొ ని నెమ్మదిగా నడుపుకుంటూ వెళ్తున్నారు..దగ్గరకు వచ్చే దాకా ఎదురుగా వ చ్చే వాహనాలు కనబడడం లేదు.వాహనం ముందు దారిందో..వాహనం ఆగి ఉందో తెలియక అవస్థలు పడుతున్నారు.దీంతో డ్రైవర్లు బిక్కుబిక్కుమం టూ డ్రైవింగ్ చేస్తున్నారు.చలికాలం కావడంతో ఉదయం 8:00 గంటలు వర కు కూడా సూర్యుడు పొగ మంచు తెరల నుంచి రావడం లేదు.సాయంత్రం నుంచి ఉదయం వరకు చల్లని వాతావరణం ఉంటుంది.జనం చలికి గజగజ వణికిపోతున్నారు.ఉదయం 8:00 గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుం ది.

పొగ మంచు ఆరోగ్యం పై ప్రభావం.. వైద్యులు.

పొగ మంచు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది.పిల్లలు వృద్ధులు దీర్ఘకా లిక వ్యాధిగ్రస్తులపై పంజా విసురుతుంది.శ్వాసకోశ..చర్మ సంబంధ వ్యాధు లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.హృదయ స్పందనలో మార్పులు వస్తాయి. ఈ నేపథ్యంలో పొగ మంచుతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తు న్నారు.బాలింతలు..గర్భిణీలు..చిన్నారులకు చిన్నపాటి గాలి తగిలిన..జలు బు..దగ్గు వంటి రుగ్మతలు దరి చేరుతాయి.చిన్నారులు..ఆస్తమా రోగులు సా యంత్రం 6:00 గంటల తర్వాత ఇంటి నుండి బయటికి వెళ్లకుండా చూసు కో వడం మంచిది.

**మంచులో జాగ్రత్తలు పాటించాల్సిందే..నిపుణులు..**

మంచులో జాగ్రత్తలు పాటించాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు..రోడ్ల పై మలుపులు..రహదారుల స్థితిగతులపై అవగాహన ఉండదు.మంచు తెర లు తొలిగి పోయాక ప్రయాణాన్ని కొనసాగించాలి..వాహనానికి వెనక ముం దు రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా అతికించాలి..తక్కువ వెలుతురులోనూ స్పష్టంగా రంగులు వెదజల్లే స్టిక్కర్లు అంటించాలి.వాహనానికి ఫాగ్ లాంప్స్ ఏ ర్పాటు చేసుకోవాలి.పసుపు వర్ణంతో వెలిగే దీపాలు చలి కాలంలో ఎంతో మ చ్చిది. మంచు తెరల నుంచి కాంతి ప్రసరించి వెలుతురు కనిపిస్తుంది..బండి స్పీడ్ లిమిట్ లో పెట్టుకోవాలి.ముందు వెళ్తున్న వాహనాలను అనవసరంగా ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేయొద్దు..వెహికల్ లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో..చెక్ చేసుకోవాలి..అద్దాలను తుడిచే వై ఫర్లు సక్రమంగా ఉంచుకోవాలి.. మోటార్ వెహికల్స్ లో జర్నీ చేసేటప్పుడు వైపర్లు వేయడం ద్వారా..ప్రమాదా లను నివారించవచ్చు..ప్రయాణించే వాహనం పూర్తిగా కండిషన్ లో ఉండాలి. ఇంజన్..టైర్లు..ముందు అద్దాలు సరిగా ఉంటేనే నడపాలి. వాహనాలను డ్రై వింగ్ చేసే సమయంలో స్మార్ట్ ఫోన్ వినియోగం..ఎక్కువ సౌండ్ తో మ్యూ జిక్ వినడం లాంటివి చేయకూడదు.








## కేజీబీవీ టీచర్ టీచర్ స్వాతికి కలెక్టర్ అనుదీప్ సన్మానం

కారేపల్లి జనవరి 3 ప్రభాతవార్త



సింగరేణి (కారేపల్లి) మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలు (సీఆర్టీ)గా విధులు నిర్వహిస్తున్న ఎం.స్వాతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయినిలను ఎంపిక చేసి ఖమ్మం పట్టణంలో గల టీటీడీసీలో జిల్లా కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని సన్మానించి సత్కరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మంజుల

కారేపల్లి జనవరి 3 ప్రభాతవార్త

కారేపల్లి మండలం బీక్యాతండా గ్రామానికి చెందిన మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైంది. శనివారం.. భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును మాలోతు మంజుల పొందింది. ఈ సందర్భంగా.. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకుంది. జిల్లావ్యాప్తంగా.. 12 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డులకు ఎంపిక కాగా, కామేపల్లి ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో స్కూల్ అసిస్టెంట్ గా (సోషల్ ) విధులు నిర్వహిస్తున్న.. మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు కు ఎంపిక కావడం పట్ల కామేపల్లి, కారేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సిపిఐ శతవసంతాల మహాసభకు కదిలి తరలి రండి..

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**

కొణిజర్ల జనవరి 03 ప్రభాత వార్త:

ఈ నెల 18వ తారీకున ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాలు (వందేళ్ల) మహా బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కదిలి తరలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక కొనిజర్ల కేంద్రంలో జరిగిన సిపిఐ నాయకుల విస్తృత ప్రచార జాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు సుదీర్ఘ పోరాటాలతో పేద ప్రజల సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన సిపిఐ పార్టీ ఘన చరిత్ర (వందేళ్ళు) శతవసంతాలు నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో పెద్ద ఎత్తున మహాసభ సంబరాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.దేశంలో బీజేపీ ప్రధానమంత్రినరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ప్రజలకు మేలు జరుగుతున్న చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటూ పరిపాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు చైతన్యంతోని పోరాటాలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల జనవరి 18 చలో ఖమ్మం మహా సభకు ప్రతి ఒక్కరు కదలి తరలి వచ్చేలా ప్రచారం నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సీతామాలక్ష్మి ఎర్రబాబు దొండపాటి రమేష్,గడల భాస్కరరావు,స్వర్ణ రమేష్,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,రాంబాబు,శ్రీను వెంకయ్య,సైదులు,సోమయ్య,ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్ పిలుపు**

కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:

గొప్ప సంఘ సంస్కర్త,రచయిత సావిత్రిబాయి పూలే 195వ,జయంతి ఉత్సవాన్ని కామేప ల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివా రం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రి న్సిపల్ విద్య సాగర్ అధ్యక్షతన కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరినా యక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే జీ వితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో పెద్దలను గౌరవిస్తూ చదువుల్లో ఉన్నత శి ఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సావి త్రిబాయి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.ప్రత్యేకంగా బాల బాలికలు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడ వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం.సతీష్, కె.వి నోద్ బాబు,డి.శ్రీనివాస్ రావు,బి.ప్రసాద్, కే.శాంతి ప్రియ, ఎండి రషీద్,లైబ్రేరియన్ బి.కృష్ణమూర్తి,కళాశాల సీనియర్ అసి స్టెంట్ ఎం పాషా, జూనియర్ అసిస్టెంట్ వై.శివ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా పంపిణిని తనిఖీ చేసిన అధికారులు

కారేపల్లి: జనవరి 3(ప్రభాతవార్త

సింగరేణి మండలంలో యూరియా పంపిణిని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. మండలంలో సొసైటీ ఆధ్వర్యంలోని కొమ్ముగూడెం, మాణిక్యారం, గేటుకారేపల్లి ఎరువుల విక్రయ కేంద్రాలలో యూరియా పంపిణి నిర్వహిస్తున్నారు. ఆ కేంద్రాలలోని పంపిణిని తహసీల్దార్, ఎంపీడీవో లు తనిఖీ చేశారు. కేంద్రాలకు యూరియా కు వచ్చిన రైతులకు సౌకర్యాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఏ పంటలకు యూరియా వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని, అందరికి అందుబాటులో ఉందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలోని 6 సేల్ పాయింట్ల తో పాటు రైతు ఆగ్రోస్, గ్రోమోర్ సెంటర్లతో పాటు ప్రయివేటు షాపులలో అందుబాటులు ఉంచుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో వెంట ఏవో బీ.అశోక్ కుమార్, ఆర్ఐ జగదీశ్, ఏఈవో లు నరేష్, మహేష్, చంద్రకళ, ప్రమీళ, మున్ని తదితరులు పాల్గొన్నారు.



# ఏ జన్మలో చేసిన పుణ్యమో మాకు ఇంత ఆదరణ...


## - డాక్టర్ మట్ట జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుక లుసత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిమానులు మధ్య శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావు నగర్ నుంచి ప్రధాన రహదారి గుండా యంసూర్ రోడ్ లోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీలతో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అగ్రభాగాన ఉండగా ఈ ర్యాలీ పెద్ద ఎత్తున ఫంక్షన్ హాల్ వరకు జరిగింది. సత్తుపల్లి తో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన నూతన సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అనే నినాదాలతో పట్టణం ఒరెత్తింది. అనంతరం రాణి సెలబ్రేషన్ హాల్లో జరిగిన జన్మదిన వేడుకల్లో ముందుగా అభిమానులు మధ్య కేక్ కట్ చేసి డాక్టర్ మట్టా దయానందుకు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందతో కేక్ తినిపించి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఏజన్మలో పుణ్యం చేసుకున్నా మో కానీ జన్మదిన వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన మట్ట కుటుంబ సభ్యులకు అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ మట్టదయానంద్ కుటుంబం 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ వస్తూ ప్రజల ఆధారాభిమానాలు పొందటమే ఇంత అభిమానాన్ని సంపాదించుకున్నామని ఇంతమంది స్వచ్ఛందంగా ఈ వేడుకలకు వచ్చారంటే తనకు మాటలు రావట్లేదని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ జూదం, కోడిపందాలు, బెట్టింగులు, మాఫియా లాంటి నేర చరిత్రను కంట్రోల్ చేసి నియోజకవర్గాన్ని ప్రశాంత వాతావరణంలో ఉంచామని, ఇటీవల సైబర్ నేరాలు, హవాలా నేరాలతో మంచి పేరు ఉన్న నియోజకవర్గాన్ని కలుషితం చేస్తున్నారని అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోవదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో



అత్యధిక పంచాయతీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారని, త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని డాక్టర్ మట్టా దయానందు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ ఎన్ సత్యనారాయణ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఇంచార్జ్ అత్తులూరి పురుషోత్తం, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు



సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎండి కమలపాషా, మానుకోట ప్రసాదు, పలు ప్రాంతాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ జన్మదినం సందర్భంగా ఉర్దూ పాఠశాలకు 45 వేల విలువైన బెంచ్‌లు వితరణ

**సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆ షాస్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదినం సందర్భంగా సత్తుపల్లి ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులకు కమల్ మిత్ర షోరూం, కమల్ పాషా అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 45 వేల రూపాయలు విలువైన బెంచ్ లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా శనివారం ఉచితంగా అందజేశారు. ఈ బెంచీలు విద్యార్థులకు ఉచితంగా అందజేసినందుకు ఉర్దూ పాఠశాల యజమాన్యం కమలమిత్ర షోరూం, కమల్ పాషా అండ్ బ్రదర్స్ కి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు,




కిలా వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

# సింగరేణిలో డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు...

**సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి లో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరంతీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ జన్మదినం పురస్కరించుకొని సత్తుపల్లి సింగరేణి ఉద్యోగులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దయానంద్ డాక్టర్ గా ప్రజలకు సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందారని, సత్తుపల్లి నియోజకవర్గంలో ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉండి ప్రజా సంక్షేమమే తన





ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు అని కాంత్ కుమార్ కొనియాడారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు చేరువలో ఉంటూ ప్రజాక్షేత్రమే తమ కుటుంబముగా భావించి గొప్ప నాయకురాలు అని కొనియాడారు. సింగరేణిలో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కీలక పాత్ర పోషించి యూనియన్ గెలుపుకు కృషి చేశారని ఈ సందర్భంగా క్రాంతికుమార్ అన్నారు. సింగరేణి కార్మిక వర్గం స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, మట్టా దయానంద్ నాయకత్వంలో సింగరేణిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీలు నాగేశ్వరరావు, బాలాజీ, ఐఎన్టియుసి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## త్యాగాలకు చిరునామా భారత కమ్యూనిస్టు పార్టీ...

### - 100 వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి
### - జిల్లా సహాయ కార్యదర్శి జమ్ములు జితేందర్ రెడ్డి..

**వేంసూర్, జనవరి 3, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలకు,త్యాగాలకు చిరునామా అని,అనేకమంది అమరవీరుల రక్తంతో పార్టీ నిర్మించబడిందని,సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్మల జితేందర్ రెడ్డి అన్నారు.సిపిఐ ప్రచార జాత సత్తుపల్లిలో ప్రారంభమై వేంసూరులో జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బి వినాయకత్వంలో ఘనమైన స్వాగతం పలకడం జరిగింది.అనంతరం మర్లపాడులో జరిగిన బహిరంగ సభలో జమ్మల జితేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ,ఈ దేశంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని 100 సంవత్సరాలు కలిగిన పార్టీ దేశంలో ఏకైక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని తెలంగాణ సాయుధ పోరాటం,బెంగాల్ తెపాక పోరాటం,కేరళలో పునర్ పాయల్ వరపోరాటం.దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆ త్యాగాల వెలుగులు వందేళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందని,శతవసంతాల కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని,ఉపాధి హామీ పథకం రద్దు కూడా ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జనవరి 18వ తేదీ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు,సిహెచ్ సీతామహాలక్ష్మి మ్మ,దండు ఆదినారాయణ,షేక్.రంజాన్ బి,రామకృష్ణ,యోబు,రామలక్ష్మి మ్మ,షేక్.లాల్ మహమ్మద్,భాస్కర్,అంజమ్మ,శ్రీను,చెన్నారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఐడీసీ చైర్మన్ ముప్వాను కలిసిన దమ్మపేట సర్పంచ్...

**సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబును ఇటీవల నూతనంగా ఎన్నికైన దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. సత్తుపల్లి పట్టణంలోని మువ్వ క్యాంప్ ఆఫీస్ ( వాటర్ ప్లాంట్ నందు) సర్పంచ్ కలవుగా సర్పంచి రమాదేవి రాంబాబును విజయబాబు స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా నూతన సర్పంచి పగడాల రమాదేవి రాంబాబును ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు కోరారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు , చిన్న శెట్టి యుగంధర్ తదితరులు ఉన్నారు.



## గాయపడిన శునకంకు సపర్యలు

**మానవత్వం చాటుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

*నేలకొండపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):*

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శునకంకు సపర్యలు చేసి తన మానవత్వంను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చాటుకున్న సంఘటన శనివారంగువ్వలగూడెం గ్రామ సమీపంలో జరిగి ంది. ఇందుకు సంబం ధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం సమీపం లోని జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒక శునకాన్ని గమనించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వెంటనే తన వాహనాన్ని ఆపి, శునకాన్ని రహదారి పక్కకు తీసుకెళ్లి ఆహారం అందించారు. అనంతరం, స్థానిక పశువైద్యాధికారికి సమాచారం అందించి చికిత్స కు ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనలో మందకృష్ణ మాదిగ గారి మానవత్వం, దయగుణాన్ని పలువురు ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు.



## భగీరథ నీటి సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

**ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ ఓం.ప్రకాష్ వెల్లడి**

*నేలకొండపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):*

అజయ్ తండా గ్రామంలో నెలకొన్న మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ ఓం. ప్రకాష్ వెల్లడించారు. శనివారం అజయ్ తండా గ్రామం నందు మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైను సమస్యలు, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల వాటర్ ట్యాంకు కు నీటి సరఫరా సమస్యను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామం లోని కొత్త కాలనీలో ప్రత్యేకంగా నీటి పైపులను



ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యు. ఎస్ ఏఈ లక్ష్మి, భవాని, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్. ఇబ్రహీం, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రామారావు, ఆర్.డబ్ల్యు.ఎస్ మెకానిక్ తమ్మినేని నాగేశ్వరరావు, పంప్ ఆపరేటర్ పాషా, పంచాయతీ సిబ్బంది తేజావతి గోపి, బానోతు నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ ల ఆవిష్కరణ

*నేలకొండపల్లి, జనవరి 3 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండల కేంద్రం నందు శనివారం వివిధ ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు ఆవిష్కరించారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ బి.చలపతిరావు చేతుల మీదుగా క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పద్మ, అరవింద్, జ్యోతి, తొర్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిఎస్ పీఆర్టీయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్ ను ఎంఈఓ. బి.చలపతిరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు టి.సురేష్, షేక్ రేహానా, భవాని, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## బాలికల విద్యా ఉద్యమానికి పునాది సావిత్రిబాయి పూలే

**సుబ్లేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాలు...**

*తిరుమలాయపాలెం, జనవరి 03(ప్రభాత వార్త)*

సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే కేవలం అది విద్యతోనే సాధ్యపడిందని ఆడపిల్లల విద్యా ఉద్యమానికి పునాది వేసింది సావిత్రిబాయి పూలే అని సుబ్లేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాలు అన్నారు. సుబ్లేడు ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే 195 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా




ఉపాధ్యాయురాలను సాల్వలతో సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముత్యాలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే కేవలం ఆడపిల్లల విద్యతోనే అని ఆయన అన్నారు. భారతీయ సమాజంలో ఆనాడు మహిళలు కేవలం ఇంటికే పరిమితం అయ్యే వారిని సమాజంలో వారిపట్ల నియంత ఉండేదని ఆనాడు ఉన్న సాంఘిక దురాచారాలను ప్రారదోలాలంటే ఆడపిల్లలు చదువుతూనే దీనికి పరిష్కారం దొరుకుతుందని ఆనాడు సావిత్రిబాయి పూలే బాలికల విద్యా ఉద్యమా నికి పునాదివేసి ఆడపిల్లలు చదివేందుకు ఎనలేని కృషి చేశారని సమాజంలో ఇప్పుడు ఆడపిల్లలు మగవారి కి సమానంగా ప్రతి వృత్తిలో రాణిస్తున్నారు అంటే కేవలం చదువుదారనే అని ఆయన అన్నారు. సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను వ్యతిరేకించి తమ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఉన్నత చదువులు చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రంలో యూనిఫాం అందజేత..

*కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త) :*

అంగన్ వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని నరసింహులగూడెం సర్పంచ్ సరిత అన్నారు. నర్సింహులగూడెం గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ ఉష, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, సెక్రెటరీ పాషా, స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచులకు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పలత, నర్సింహులగూడెం సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ ఉష, అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, కుమారి, జానకమ్మ హెల్పర్ నాగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

**ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్**

*కూసుమంచి, జనవరి 3 ( ప్రభాతవార్త) :*

సామాజిక రుగ్మతలపై సమరభేరి మోగించిన సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని



విద్యావికాస్ విద్యానికేతన్ లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోనియా డేనియల్ మాట్లాడుతూ నాటి సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలను, మహిళలపై దాడులను అడ్డుకుని, సమాజం విద్య ద్వారానే చైతన్యం అవుతుందని మహిళ పాఠశాల ప్రారంభించిందని చెప్పారు. ఆధిపత్య ధోరణిని ధిక్కరించి ఎన్నో అవమానాలు, అవహేళనలను అధిగమించి మహిళలకు చదువు, సంస్కారం నేర్పిన ధీర వనిత అని కొనియాడారు. నేడు ఎందరో మహిళ మణులు విద్యనభ్యసించి అనేక రంగాల్లో అధికారులుగా రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చూపిన మార్గమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయి నీలు వెంకటరమణ, ఉషారాణి, సునీత, ఉష శ్రీ, రమణ, నాగరాణి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి అనుగుణంగానే యూరియా వాడాలి..

**కూసుమంచి ఏడిఏ సతీష్**

*కూసుమంచి డిసెంబర్ 3 (ప్రభాతవార్త ) :*

రైతులు అవసరానికి అనుగుణంగానే యూరియా వాడాలని కూసుమంచి ఏడిఏ సతీష్ అన్నారు. శనివారం కూసుమంచి మండలంలోని రైతు వేదికలో కల్లూరుగూడెం సొసైటీ ద్వారా ఏర్పాటు చేయబడిన సబ్ సెంటర్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పర్య వేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందించబడుతుందని రైతులెవరు యూరియా విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. మండలంలోని సొసైటీల ద్వారా ఏర్పాటు చేయబడిన 17 సబ్ సెంటర్లకు యూరియా రానుందని రెండు రోజుల్లో రైతులకు అందుబాటులో ఉంటు ందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ఏఈఓ జానీ బాబా, కూసుమంచి గ్రామ పాలన అధికారి , కల్లూరుగూడెం సొసైటీ సీఈవో శేఖర్ , సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఎర్రజెండాను అనగదొక్కాలనుకుంటే మరింత ఉవ్వెత్తున ఎదుగుతాం





## ప్రజా ప్రభుత్వం మాటున మధిరలో పోలీసు రాజ్యం పద్ధతి మార్చుకోవాలి : జాన్ వెస్లీ హితవు

### మధిరలో సిపిఎం భారీ ప్రదర్శన

### హాజరైన జాన్ వెస్లీ, పోతినేని, నున్న

**మధిర జనవరి 3 ప్రభాతవార్త**

అక్రమ కేసులు నిర్బంధాలు హత్య రాజకీయాలతో సిపిఎం పార్టీని ఎర్రజెండాను అణగదొక్కా లనుకుంటే మరింత బలోపేతం అవుతామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గంలో సిపిఎం శ్రేణులపై జరుగుతున్న అక్రమ కేసులు నిర్బంధాలు హత్య రాజకీయాలపై నిరసనను వ్యక్తం చేసే దిశలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ప్రదర్శనలో ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణంలో భారీ ఎత్తున హాజరైన కార్యకర్తలు శ్రేణులతో ప్రత్యక్షంగా పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో పేదలు అణగారిన వర్గాలు మైనారిటీలు మహిళలు అన్ని వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులకు అన్యాయాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తున్నదని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ నాయకులను కార్యకర్తలపై మధిర నియోజకవర్గం లో అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నియోజకవర్గంలో రాజకీయంగా హత్యలు జరిగిన గ్రామాలలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ విజయం సాధించిందని దీనిని జీర్ణించుకోలేని మల్లు భట్టి విక్రమార్క ప్రోత్బలంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు




సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు. దాడుల్లో గాయపడిన వారు పోలీసులను ఆశ్రయిస్తే తిరిగి వారిపైనే కేసులు నమోదు చేసిన పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పాతర్లపాడు లో రెండు నెలల క్రితం జరిగిన సామినేని రామారావు హత్య కేసులో ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయలేదని అన్నారు. ఆలపాడు, పాతర్లపాడు తొండల గోపవరం తో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా దాడులు చేయడమే కాకుండా కేసులు నమోదు చేసి 13 మందిని వివిధ కేసులతో పాటు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఉపయోగించి జైలుకు పంపారని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తమది ప్రజా ప్రభుత్వమని ,ప్రజా పాలనను అందిస్తున్నదని మాట్లాడుతున్నారని కానీ మధిర నియోజకవర్గంలో భట్టి చెప్పు చేతుల్లో పోలీస్ రాజ్యం నడుస్తుందని అన్నారు. కేవలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలోపేతాన్ని జీర్ణించుకోలేని భట్టి విక్రమార్క ఈ విధమైన అణిచివేతలకు అక్రమ నిర్బంధాలకు అక్రమ కేసులను బనాయించి పరోక్షంగా చేయిస్తున్న చర్యలకు సిపిఎం పార్టీ భయపడేది లేదని ఇటువంటి చర్యలతో మరింత బలోపేతం అవుతామని అన్నారు. ఎర్రజెండాను ఆపాలనుకోవడం అడ్డుకోవడం వంటి సాహసాలు చేయవద్దని ఇలాంటి పద్ధతుల్లో ఎర్రజెండాను సిపిఎం పార్టీని నిలువరించాలని అడ్డుకుంటామని భట్టి విక్రమార్క అనుకుంటే అది తన జీవితంలో జరగదని జాన్ వెస్లీ అన్నారు. అక్రమ నిర్బంధాలు అణిచివేతలు రామారావు లాంటి నేతల హత్య చేసినందుకే సిపిఎం పార్టీ మరింత బలపడిందని మరోసారి పేర్కొన్నారు. ఇవే పరిస్థితులు కొనసాగితే ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రానికి పరిమితమైన ఈ ఉద్యమ పోరు తెలంగాణ వ్యాప్తంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఇది కాంగ్రెస్ పార్టీ కి నష్టాన్ని చేకూర్చేదిగా మారకముందే భట్టి విక్రమార్క తన విధానాలను మార్చుకోవాలని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారాలపై దృష్టి సారించాలని కోరారు. అలాగే అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైళ్లకు పంపిన వారిని విడుదల చేయాలని, రామారావు ను హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి నిజాయితీని నిరూపించుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ప్రజల కోసం న్యాయమైన హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని రాష్ట్ర పార్టీ బాధ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మధిర నియోజకవర్గం లో సిపిఎం పార్టీ శ్రేణులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే ధోరణులు చేపడుతున్నారని వాటిని విరమించుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేశారు. చింతకాని ముదిగొండ బోనకల్ మండలాలలో పోలీసులు సిపిఎం శ్రేణులపై నిర్బంధ కాండ ను అమలు చేస్తున్నారని, ప్రత్యేకించి చింతకాని ఎస్ఐ తన పద్ధతి మార్చుకోకుంటే పోలీస్ స్టేషన్ ముట్టడిస్తామని ఆయనను స్టేషన్ వీడి వెళ్లిపోయే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూడడం మూర్ఖత్వం అవుతుందని అన్నారు. జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరసన తెలిపే రాజ్యాంగ హక్కును కాలరాసే విధంగా శాంతియుత కార్యక్రమానికి హాజరై శ్రేణులను చెక్పోస్టులు పెట్టి అడ్డుకోవడం అర్ధరాత్రి ముందస్తు అరెస్టులు చేయడం చేసిన వందలాదిగా కార్యకర్తలు తరలి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం నరసింహారావు బట్టు పురుషోత్తం పాపినేని రామనర్సయ్య మంద సైదులు, పడకంటి మురళి బండారు రమేష్ ప్రభావతి మందడపు ఉపేందర్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# యూరియా స్టాక్ పట్ల రైతులు ఆందోళన చెందొద్దు

### 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ లభ్యం...

### రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు...

### నాగులవంచ పి.ఎ.సి.ఎస్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**చింతకాని ప్రభాతవార్త జనవరి 3**

ఖమ్మం జిల్లాలో 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, రైతులు అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 9,736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న దిళిశ స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రతి 2వేల ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, రైతులు అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒక రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైనయూరియా తప్పకుండా ఇస్తామని దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర, చింతకాని తహసీల్దారు బాజ్జీ ప్రసాద్, నాగులవంచ పిఏసిఎస్ సీఈఓ యాలముడి శ్రీనివాసరావు, తినివీ దారగాని కల్యాణి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరవ రోజుకు చేరిన ప్రత్యేక శీతాకాల శిబిరం

**చర్ల ప్రభాతవార్త :**

చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ తరుణంలో సుందరయ్య కాలనీలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు జి.పి.ఎస్ స్కూల్ ను ఆనుకొని ఉన్న డ్రైనేజీని అస్తవ్యస్తంగా ఉండి వర్షపు నీరు బయటికి పోక ప్రక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రంలోకి నీరు చేరుతూ ఉండేదని మరియు పిల్లలు చాలా ఇబ్బంది పడే వారిని అంగన్వాడీ టీచర్ తెలిపారు. కావున జి.పి.ఎస్ స్కూల్ ప్రక్కన ఉన్న సుమారు 43 మీటర్ల డ్రైనేజీని వాలంటీర్లు మూడు ఫీట్ల లోతు మరియు మూడు ఫీట్ల వెడల్పుతో డ్రైనేజీని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ పి.ఓజి. సుధాకర్, అధ్యాపకులు కృష్ణమోహన్, వీరరాజు, కృష్ణ ,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే నా పోరాటం

**- మాజీ ఎమ్మెల్యే రేగా**

**- పలు బాధిత కుటుంబాల పరామర్శ**

**- సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచులకు సన్మానం**

పినపాక, ప్రభాతవార్త, జనవరి 3:



ప్రజా సమస్యల పరిష్కారానికి ఘన పోరాటం కొనసాగుతుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మండలంలో అయన శనివారం విస్తృతంగా పర్యటించి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి భరోసా కల్పించారు. అమారారం గ్రామంలో ఇటీవల తల్లి, తండ్రి ఇద్దరినీ కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహమ్మద్ యాకుబ్, మహమ్మద్ గౌస్‌లను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కొత్తూరు కాలనికి చెందిన సోయం రేణుక ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ఆమెను వారి నివాసానికి వెళ్లి స్వయంగా పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై భద్రాచలం సూపరెండెంట్‌తో చరవాణిలో మాట్లాడి అవసరమైన వైద్య సహకారం అందేలా చర్యలు తీసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కొత్తూరు



కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై గ్రామస్థుల నుంచి రేగా కాంతారావుకు వినతిని స్వీకరించారు. స్థానికుల సమస్య తీవ్రతను అధికారులకు వివరించారు. తక్షణ చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను కోరుతూ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో సింగిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన రేగా కాంతారావు, అక్కడ సిపిఎం పార్టీ, బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ ముక్తేష్, ఉపసర్పంచ్ కిషోర్ లను ఘనంగా సన్మానించి, గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రజాసేవే లక్ష్యంగా తన పర్యటన కొనసాగుతుందని ఆయన తెలిపారు. సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నుండి 50 కుటుంబాలు రేగా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుంటానని రేగా హామీ ఇచ్చారు. తమకు సహకరించిన సిపిఎం పార్టీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విజయంలో సిపిఎం పార్టీ చేసిన కృషిని కొనియాడారు. కమ్యూనిస్టుల పోరాట ప్రతిభని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాయం శేఖర్, అమరారం సర్పంచ్ శోభారాణి, సింగిరెడ్డిపల్లి సర్పంచ్ ముక్తేష్, ఉప సర్పంచ్ కిషోర్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు, కొండేరు రాము, మాజీ సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, చిన్నారి, వడ్లకొండ శ్రీను, ప్రవీణ్, ప్రదీప్, సిపిఎం నాయకులు మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలు విజయవంతమే లక్ష్యంగా శ్రమిస్తున్న అధికారులు, ఎస్జీఎఫ్ సిబ్బంది

పినపాక, ప్రభాతవార్త, జనవరి 03:

మండల పరిదిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7 నుంచి 11 వరకు జరగనున్న 69వ అండర్ 17 బాలుర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. పాఠశాలల క్రీడాసమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, ఎంపీడీవో సంకీర్త్, తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో కొమరం నాగయ్య, ఏడూళ్ల బయ్యారం ఇంచార్జి హెచ్‌ఎం తిరుపతి రెడ్డి, పీడీ వీరన్న, పంచాయతీ కార్యదర్శులు జయపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు రోజువారీగా పాఠశాల ప్రాంగణంలో పర్యవేక్షణ చేపడుతున్నారు. క్రీడాకారుల వసతి, భోజనం, రవాణా, భద్రతతో పాటు పోటీ



వేదికల సిద్ధత, మైదానాల నిర్వహణ, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవల ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు తీసుకుంటున్నారు. న్యాయనిర్ణేతలు, కోచ్‌లు, సాంకేతిక సిబ్బందితో సమన్వయం కొనసాగిస్తూ పోటీలు సజావుగా సాగేలా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. క్రీడాస్ఫూర్తి, న్యాయ సమతుల్యతకు ప్రాధాన్యం ఇస్తూ పోటీలు నిర్వహించేందుకు ఎస్జీఎఫ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

పినపాక, ప్రభాతవార్త, జనవరి 03:

భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అనేక పాఠశాలలు స్థాపించిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతిని జగ్గారం గ్రామ సర్పంచ్‌గొగ్గల సుహాసిని ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గరం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి సర్పంచ్ సుహాసిని నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిమ్న వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే ఎంతో ఆదర్శనంగా నిలిచిందాన్నారు. జగ్గారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలను సన్మానించి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వార్డు



సభ్యులు వాసం సుబ్బమ్మ, కాయం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాయం జగపతిరావు, వేముల శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం చౌదరి పాల్గొన్నారు.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో సావిత్రిబాయి జయంతి వేడుకలు

**- మహిళా విద్యకు ఆమె చేసిన కృషి అనన్యం: దొడ్డ రమేష్**

***అశ్వాపురం, ప్రభాతవార్త 03 జనవరి 26:*** అంధకారంలో ఉన్న అణగారిన వర్గాలకు, మహిళా లోకానికి విద్యను ఆయుధంగా అందించి అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ అన్నారు. శనివారం మండలంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ, అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, మహిళా విద్యా వికాసానికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా వెరవకుండా, విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా జ్ఞాన దీపాలను వెలిగిస్తూ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆయన ఖిమహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

– మైనింగ్ ఏడి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

పినపాక, ప్రభాతవార్త, జనవరి 03:



అనుమతి లేని ఇసుక రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని మైనింగ్ ఏడి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి అయన ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను గుర్తించి ట్రంచ్ లు వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ కూపన్ లతోనే అధికారుల పర్యవేక్షణలో ఇసుకను పగటిపూట మాత్రమే రవాణా చేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరిగితే ఇందిరమ్మ కూపన్ మంజూరు చేసిన అధికారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఆ ఫోటోలు తీసి తమకు పంపించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా వెనక ఎంతటి వారు ఉన్నా సహించేది లేదన్నారు. ఇసుక అక్రమంగా ఎత్తే కూలీలపైన సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# సింగరేణి మనుగడకే పీకే ఓసీ గని అవసరం

**- డిప్యూటీ సీఎం భట్టిని కలిసి ఎమ్మెల్యే పాయం వినతి**

**- కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సింగరేణికే కేటాయించేలా ప్రయత్నిస్తాం**

**- డిప్యూటీ సీఎం హామీ**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:



మణుగూరు ప్రాంతంలోని ప్రతిష్టాత్మకమైన పీకే ఓసీ డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ గనిని తెలంగాణ జెన్‌కోకు కాకుండా సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించాల్సిందేనని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక అండ్ ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ ప్రజల భవిష్యత్తు, సింగరేణి కార్మికుల కుటుంబాల భద్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు. మణుగూరు పీకే ఓసీ డీప్ సైడ్ గనిని దక్కించుకోవడానికి సింగరేణి, తెలంగాణ జెన్‌కో సంస్థల మధ్య పోటీ నెలకొని ఉందని, దీనిపై ఈ నెల 6 లోపు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎమ్మెల్యే తన లేఖలో వివరించినట్లు, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఈ బొగ్గు నిల్వలు సుమారు 181 మిలియన్ టన్నులు ఉన్నట్లు, ఇందులోనాణ్యత: జీ 8 గ్రేడ్ బొగ్గు ఉందని, లాభాలు సుమారు రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందని, విస్తీర్ణ 607 హెక్టార్లు (అటవీ ప్రాంతం)లో ఉంటుందని, గని జీవితకాలం 20 సంవత్సరాలు అని సింగరేణికి ఈ గనిని కేటాయించకపోతే మణుగూరుకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ గనిని సింగరేణికి కాకుండా జెన్‌కోకు కేటాయిస్తే మణుగూరు ప్రాంతం తీవ్రమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఎమ్మెల్యే పాయం వినతి పత్రంలో పూర్తి వివరాలు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ అంశంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుపినపాక నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలు, సింగరేణి కార్మికుల కుటుంబాల భవిష్యత్తును ప్రభుత్వం గంభీరంగా పరిగణనలోకి తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పీకే ఓసీ డీప్ సైడ్ గనిని సింగరేణికే కేటాయించేలా పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

# ఐటిఐలో మెటీరియల్ కొనుగోలుకు కొటేషన్లు ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి.రవి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో మెటీరియల్ కొనుగోలు కోసం కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరు ప్రభుత్వ ఐటిఐకి కేటాయించిన నిధులతో మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్ ఫిట్టర్, డీజిల్ మెకానిక్ ట్రేడ్లకు సంబంధించి ముడి సరుకుల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా ట్రేడ్లకు సంబంధించిన సరుకుల కొటేషన్లను ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిఎస్టి నమోదు కలిగిన సంస్థలు కొటేషన్లు సమర్పించడానికి అర్హులన్నారు. కొటేషన్లు సమర్పించోదలిచినవారు పూర్తి వివరాల కోసం 9989637594 కు కాల్ చేసి తెలుసుకోవాలన్నారు. లేదా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ లో స్వయంగా సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు అని ఆయన ప్రకటనలో తెలిపారు.

# పిడత ప్రజల కోసం వందేళ్లుగా పోరాడుతున్న పార్టీ...

**- దేశంలో కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నా ప్రజలు..**

**- సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు..**



**సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త:** భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్లు అయిందని వందేళ్ళ కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం పీడితుల పక్షాన దున్నేవాడికే భూమి కావాలని రాజభరణాల రద్దు కోసం బ్యాంకుల జాతీయకరణకోసం అనేక పోరాటాల నిర్వహించిందని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టినప్పుడు అనేక నిర్బంధాలకు గురై బ్రిటీష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టు పార్టీని బ్యాన్ చేశారని అయినా అన్ని అడ్డంకులు అధికమించి దేశంలో 100 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని హేమంతరావు అన్నారు. 100 వసంతాల బహిరంగ సభ జయప్రదం కోరుతూ సత్తుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ప్రచార జాతాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ దేశంలో భూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం దున్నేవాడికే భూమి కావాలని తెలంగాణలో వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి 4500 మంది కమ్యూనిస్టుల రక్త తర్పణంతో పది లక్షల ఎకరాలు భూములు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగాను ధనవంతులు కుబేర్లుగాను మారుతున్నారని దేశ అభివృద్ధి కంటే దేశ ప్రజల సంక్షేమం కంటే నరేంద్ర మోడీకి అంబానీ ఆదానీలా సంక్షేమం ముఖ్యమైందని లక్షల కోట్ల రాయితీలు కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి పేదలకు చెందిన ఉపాధి హామీ పథకాన్ని కూడా రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని భాగం ఆరోపించారు. అందులో భాగంగా మహాత్మా గాంధీ పేరు తీసేసి ఈ చట్టాన్ని రద్దు చేయడం కోసం కుట్రలు సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీని ఆదరించాల్సిన అవసరం ఉందని రేపు జనవరి 18 ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు 5 లక్షల మందితో జరుగుతుందని ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ బహిరంగ సభ విజయవంతం కోసం గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి , సింగ్ నరసింహారావు, సీతామహాలక్ష్మి మ్మ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ,తాటి వెంకటేశ్వరావు, సత్తుపల్లి మండల కార్యదర్శి తడిక మండల యోబు, పట్టణ కార్యదర్శినిమ్మటూరిరామకృష్ణ ,షేక్ రహంతుల్లా ,రాజశేఖర్, మహదేవ్ లక్ష్మి మ్మ ఆటో యూనియన్ నాయకులు ఎస్కే చౌకత్ ఫుట్పాత్ యూనియన్ నాయకులు జ్యోతి సత్యనారాయణ ప్రసాద్ వెంకటేశ్వరరావు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం: నరాటి ప్రసాద్

**ములకలపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :**



మహిళల చదువు, సామాజిక అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు నేటి విద్యార్థులు, యువత నడుం బిగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. 19వ శతాబ్దపు అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, బానిస సంకెళ్లను తెంచి మహిళలకు, అణగారిన వర్గాలకు విద్యను అందించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి అని కొనియాడారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె చేసిన సేవలు అజరామరమని అన్నారు. 1831లో మహారాష్ట్రలోని నయాగావ్‌లో జన్మించిన ఆమె, భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో అక్షరాభ్యాసం చేసి, సమాజంలో విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాల ప్రారంభించినప్పుడు అప్పటి సంప్రదాయవాదులు ఆమెను అనేక వేధింపులకు గురిచేసినా వెరవకుండా ముందుకు సాగారని తెలిపారు. బాల్య వివాహాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటాలు అసామాన్యమైనవని పేర్కొన్నారు. సావిత్రిబాయిని భారతీయ మొదటి తరం స్త్రీవాదిగా చరిత్రకారులు గుర్తిస్తారని ఆయన అన్నారు. మహిళా సాధికారతకు సావిత్రిబాయి చేసిన సేవలకు గుర్తింపుగా ఆమె జన్మదినాన్ని భిజాతీయ మహిళా దినోత్సవంభిగా మరియు భిజాతీయ ఉపాధ్యాయ దినోత్సవంభిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, తిన్నీ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, నాయకులు మిరియాల వెంకన్న, పసుపులేటి లక్ష్మి మ్రపతి, రావుల రమేష్, నాకిరికంటి నర్సారావు, సాయి జగదీష్, నల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు అబలలు కాదు.. సబలలు..

**- మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల స్పెషల్ ఆఫీసర్ బురాన్**

**- కళాశాల్లో ఘనంగా సావిత్రి భాయిపూలే జన్మదినోత్సవం**

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:**



సామాజిక సంస్కర్త. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయిపూలే జన్మదినోత్సవంను అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలురు కళాశాల్లో ఘనంగా శనివారం నిర్వహించారు. జన్మదినోత్సవ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్కే బురాన్ మాట్లాడుతూ స్త్రీ అభివృద్ధికి సావిత్రిభాయి పూలే చేసిన సేవలను గుర్తు చేశారు. నేటి స్త్రీలు అబలలు కాదు...సబలలు అని. అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడుతూ చదువు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ పై తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల్లోని మహిళా అధ్యాపకులను భోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పిడి డాక్టర్ రఘువరణ్, తదితర అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:**



మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం విప్లవ స్టడీ సెంటర్ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు వలసాల వెంకట రామారావు, జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, విప్లవ స్టడీ సెంటర్ నిర్వాహకులు బూర్గుల కరుణాకర్, బూర్గుల సతీష్ కుమార్, పెరుమాళ్ళ కృష్ణ, బూర్గుల సురేష్, విప్లవ స్టడీ సెంటర్ గైడ్ టీచర్స్ బూర్గుల సునీత పావని కుమారి, మేఘన మెర్సీ, మాలమహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, మణుగూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు శ్రీ దామల్ల వెంకన్న, సంజీవరావు, ఎం ఆర్ పి యస్ నాయకులు హుస్సేన్, నాగేశ్వరావు, న్యాయవాది గోడిశాల వెంకట రత్నం, ,గోడిశాల ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:**



మణుగూరు ఏరియా సిఇఆర్ క్లబ్ నందు సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సింగరేణి డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన వేముల ప్రకాష్, కర్రి మహేష్, ఆవుల నాగరాజు, పద్మావతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్ , ఏరియా కమిటీ మెంబర్స్, మణుగూరు ఏరియా బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త జనవరి 03:**

మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల నందు లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయులను, సర్పంచును ఘన సన్మానించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్బు చాప్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, జోన్ చైర్ పర్సన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్కూలులో జరుగుతున్న సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో లయన్స్ క్లబ్ మణుగూరు తరుపున గ్రామ సర్పంచ్ ఏనిక శ్వేత, వార్డు మెంబర్లను, పాఠశాల మహిళా టీచర్లను ఘనంగా సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, వార్డు మెంబర్లు చీమల వరాలు, లక్ష్మణ్, గ్రామ పెద్దలు మడకం రమేష్, ఏనిక బాలు, ప్రశాంత్, ఏనిక సమ్మయ్య, గ్రామస్తులు టీచర్లుసారయ్య, సరిత రఘుమోహన్, జయలక్ష్మి మ్మ అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

